మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com
epaper.manananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 125 | 24 శుక్రవారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

## ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

- కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దు
- కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు
- సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం
- మంత్రుల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపు
- వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు
- సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం
- తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి



**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు జరుపనుంది. కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దని కేబినేట్ విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు తీసుకోవాలని, న్యాయనిపుణులతో సంప్రదించాలని, సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపునకు ఉపయోగించాలని నిర్ణయించారు. వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు చేయనున్నారు.

హైకోర్టు తీర్పు పుణ్యం

## రేవంత్ రెడ్డిదే

### కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది

మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కాదని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వమంటూ వ్యాఖ్యానించారు. గురువారంఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేళ్ళైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

# తమిళనాడులో పోలింగ్

- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు
- ఓటేసిన సినీనటులు రజనీ, కమల్, అజిత్ తదితరులు
- ఓటేసిన చిదంబరం, స్టాలిన్ , ఉదయనిధి



**చెన్నై,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

తమిళనాడు అసెంబ్లీ పోలింగ్ గురువారం ఉదయం ప్రారంభం అయ్యింది. ఓటర్లు ఓటేసేందుకు బారులు తీరారు. పలువురు ప్ముఖులు ముందుగానే వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు హీరోలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ చెన్నైలోని స్టెల్లా మారిస్ కాలేజీలో పోలింగ్ బూత్ నెంబర్ 237లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) చీఫ్, ప్రముఖ నటుడు కమల్ హాసన్, ఆయన కుమార్తె శృతిహాసన్ ఆళ్వార్ పేట స్కూల్ కు చేరుకుని తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. మరో ప్రముఖ నటుడు ఎస్. అజిత్ కుమార్ చెన్నైలోని తిరువాన్మియూర్ లో ఓటు వేశారు. కాగా, ప్రముఖ నటుడు ప్రభు, విక్రమ్ ప్రభు, శివకార్తికేయన్ లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 'ఓటు వేయడం అనేది భారత పౌరుల హక్కు. దయచేసి ఆ ఓటుహక్కును వినియోగించుకోండి' అని ఈ సందర్భంగా హీరో ప్రభు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో మొత్తం 234 స్థానాల్లో ఓటింగ్ జరుగుతోంది. తొలి గంటల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 11 గంటల వరకు తమిళనాడులో 37.56 శాతం ఓటింగ్ నమోదైంది.శివగంగ ప్రాంతంలోని పోలింగ్ కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం ఓటేశారు. భాజపా నేత ఖుష్బూ, నటి త్రిష ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీవీకే చీఫ్ విజయ్ చెన్నైలో ఓటేశారు. ఆయన తిరుచిరాపల్లి ఈస్ట్, పెరంబూర్ నుంచి పోటీలో ఉన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆయన భార్య దుర్గా స్టాలిన్, వారి కుమారుడు ఉదయనిధి స్టాలిన్ చెన్నైలో ఓటేశారు.





## బెంగాల్లో ఇక అధికారం బిజెపిదే

### చొరబాట్లను పూర్తిగా నిరోధిస్తాం

ఎన్నికల ప్రచారంలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు

**కోల్‌కతా,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

పశ్చిమ బెంగాల్‌లో ఈసారి అధికారం భాజపాదేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పోలింగ్ ముగుస్తున్న తరుణంలో బెంగాల్‌లో తాము పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం రాగానే చొరబాట్లను పూర్తిగా కట్టడి చేస్తామని అన్నారు.



## రెండు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్ - భారీగా పోలింగ్ శాతం నమోదు

**న్యూఢిల్లీ,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

దేశంలో కీలక రాష్ట్రాలైన తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద సాయంత్రం 6 గంటల వరకు క్యూలో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ దశలో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు కావడం విశేషంగా మారింది. రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఈ సాయంత్రం 5గంటల వరకు తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదు కాగా, పశ్చిమ బెంగాల్ తొలి విడత ఎన్నికల్లో 89.93శాతం నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించి

మే4న రాష్ట్రమంతా

## మిఠాయిలు పంచుతాం

- బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం
- ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం
- నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

**కోల్‌కతా,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది.



## తొలిదశ ఎన్నికల వేళ

### పోలింగ్ కేంద్రం వద్ద

### నాటు బాంబుతో దాడి

**కోల్‌కతా,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

తొలిదశ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో పోలింగ్ వేళ తాజాగా నాటు బాంబుతో దాడి జరగడం కలకలానికి దారి తీసింది. జిల్లాలోని నవోదా ప్రాంతంలోగల ఒక పోలింగ్ బూత్ సమీపంలో ఈ ఘటన జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి ఒకరు పోలింగ్ బూత్ సమీపంలో బాంబు విసరడంతో పలువురు గాయాలపాలయ్యారు. దీంతో, తీవ్ర భయాందోళనలకు లోనైన ఇతర ఓటర్లు పరుగులు తీశారు. ఈ ఘటనలో గాయపడ్డ వారిని సమీప ఆసుపత్రులకు తరలించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఘటన సమాచారం అందగానే ఆ ప్రాంతానికి చేరుకున్న భద్రతా దళాలు తనిఖీలు చేపట్టాయి. బాంబు విసిరినది ఎవరో గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నాయి. పోలింగ్‌కు అడ్డంకి సృష్టించేందుకు ఈ దాడి జరిగిందా? అనే కోణంలో విచారణ చేస్తున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం తొలి దశలో భాగంగా 152 స్థానాల్లో పోలింగ్ జరుగుతోంది. 16 జిల్లాలోని స్థానాలకు జరుగుతున్న అసెంబ్లీ ఈ ఎన్నికల్లో మొత్తం 1,478 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వచ్చే వారం మిగిలిన 142 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్, ప్రతిపక్ష బీజేపీ ఈ ఎన్నికల్లో హోరాహోరీగా తలపడుతున్న విషయం తెలిసిందే.

# బెంగాల్లో ఇక అధికారం బిజెపిదే

ఇంతకాలం మమతా బెనర్జీ చొనబాట్లను ప్రోత్సహిస్తూ దేశ బవిష్తయ్‌కు సవాల్ విసిరారని మండిపడ్డారు. హుగ్లీ జిల్లాలోని బాలాగఢ్‌లో ఏర్పాటు చేసిన రెండో విడత ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. మే 5న దీదీ ఆట ముగుస్తుంది. భాజపా ప్రభుత్వం పూర్తి మెజార్టీతో ఏర్పాటవుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, భద్రతకు చొరబాటుదారులు హాని కలిగిస్తున్నారు. బెంగాల్ యువత ఉద్యోగాలు, పేదల రేషన్‌ను దోపిడీ చేయడంతో పాటు దేశ భద్రతను దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 29న (రెండో విడత ఎన్నికల్లో) కమలం గుర్తుపై ఓటేయండి. ఇది మీరు కేవలం ఎవరో ఒకరిని ఎమ్మెల్యేని చేసేందుకో, భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికో కాదు.. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించడానికి. ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక బెంగాల్‌లోకి ఎవరూ చొరబడలేరు. ఇప్పటికే అక్రమ వలసదారులను భాజపా బయటకు పంపిస్తోందని అన్నారు. మరోవైపు, బెంగాల్‌లో జరుగుతున్న తొలి విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3గంటల సమయానికి 78.77శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో ఈ రోజు ఉదయం 7గంటలకు పోలింగ్ మొదలైన విషయం తెలిసిందే. చివరి వార్తలు అందేసరికి బెంగాల్లో 79శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలుస్తోంది.

మొదటిపేజీ తరువాయి

# ఆర్టీసీ కార్మికులపై కక్షసాధింపు ధోరణి

ఆర్టీసీ కార్మికులకు టెంట్ సామాన్లు ఇవ్వరాదని వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ పరిధిలో టెంట్ హౌస్ నిర్వాహకులను పోలీసులు నోటీసులు ఇవ్వడంపై డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి ఎన్డీయే కూటమి నేతలతో బ్రేక్ ఫాస్ట్ చేస్తుంటే తెలంగాణలో నిజమైన కాంగ్రెస్ నాయకులకు సోయి లేదా అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మేధా పర్వతం లాంటి కేసీఆర్‌పై ఉమ్మేస్తే తిరిగి కాంగ్రెస్ నాయకుల పైనే పడిందని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు , నిధులు, నియామకాల ట్యాగ్ లైన్ తో తెలంగాణ ఉద్యమాన్ని నడిపి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్అని పేర్కొన్నారు. వచ్చిన తెలంగాణలో రైతులు సంతోషంగా ఉండాలని ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం నిర్మించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక బ్యారేజ్ మేడిగడ్డ . కాళేశ్వరం అంటే 100 కంపోనెట్లని, అందులో మేడిగడ్డ బ్యారేజ్ ఒకటని అన్నారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగిపోతే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి లక్ష కోట్ల అవినీతి అంటూ తమ పై దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. మేడిగడ్డలో కుంగిన రెండు పిల్లర్లను రిపేర్ చేస్తామని ఎల్అండ్‌టీ ముందుకు వస్తే బెదిరించారని తెలిపారు . మేడిగడ్డ కుంగినప్పుడు ఆగమేఘాల మీద వచ్చిన ఎన్డీఎస్ఏ , ఎస్ఎల్‌బీసీ కుంగి 8 మంది చనిపోతే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యం వచ్చింది.వచ్చిన ధాన్యం చూసి కేంద్రమే ఆశ్చర్యపోయింది. ఆఖరికి వరి కొనలేమని కేంద్రం చేతులెత్తేసిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి పరిపాలన చేత కాదని, అన్ని వర్గాల వారు ప్రభుత్వం పై కోపంతో ఉన్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ , బీ ఆర్ఎస్ ఖైరతా బాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి , కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి , బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె . కిషోర్ గౌడ్ పాల్గొన్నారు ,

# మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం



ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝుల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝుల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే పక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు. దేశంలోని ప్రతి భారత పౌరుడికి దక్కాల్సిన ప్రతి హక్కు, ప్రయోజనం మీకు లభిస్తుందని మోడీ హామీనిచ్చారు. నేడు బెంగాల్లో మొదటి దశ ఎన్నికలు జరుగుతున్నాయి. నేడు తమిళనాడులో కూడా జరుగుతున్నాయి. ఓటర్లందరికీ శుభాకాంక్షలు. ఈసారి ప్రతి ఒక్కరూ కొత్త ఓటింగ్ రికార్డులు సృష్టించాలని మోడీ ఓటర్లను కోరారు. బెంగాల్ లో గత 50 ఏళ్లలో హింసను కనిష్ట స్థాయికి పరిమితం చేసిన మొదటి ఎన్నిక ఇదే అని మోడీ చెప్పారు. లేకపోతే, ఇక్కడ ప్రతి వారం ఎవరో ఒకరిని ఉరితీయడం, దానిని ఆ తర్వాత ఆత్మహత్యగా చ్రితీకరించడం చేసేవారు. ఒకరకమైన గూండాల పాలన ప్రబలింది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరోసారి నిలబెట్టినందుకు ఎన్నికల సంఘానికి తాను హృదయపూర్వక అభినందలు తెలిపారు.

# రెండు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

## ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్

## భారీగా పోలింగ్ శాతం నమోదు

**న్యూఢిల్లీ,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

దేశంలో కీలక రాష్టాలైన్ర తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద సాయంత్రం 6 గంటల వరకు క్యూలో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ దశలో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు కావడం విశేషంగా మారింది. రెండు రాష్టాల్రోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఈ సాయంత్రం 5గంటల వరకు తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదు కాగా, పశ్చిమ బెంగాల్ తొలి విడత ఎన్నికల్లో 89.93శాతం నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. చెన్నైలో 81.34శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అలాగే, బెంగాల్‌లోని దక్షిణ్ దినాజ్‌పుర్‌లో అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. ఇప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు. ప్రజలు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాజా సమాచారం ప్రకారం, తమిళనాడులో సాయంత్రం 5 గంటల వరకు 82.24 శాతం పోలింగ్ నమోదైంది. అదే సమయంలో పశ్చిమ బెంగాల్‌లో 89.93 శాతం పోలింగ్ నమోదు కావడం గమనార్హం. మొత్తం 294 స్థానాలు ఉండగా తొలి విడతలో 152 సీట్లకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు పోలింగ్ పక్రియను సజావుగా నిర్వహించారు. రెండు రాష్టాల్రోని ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన మే 4 సోమవారం వెల్లడిస్తారు. ఆయా రాష్టాల్లో నమోదైన పోలింగ్ శాతాన్ని ఖచ్చితంగా ఇసి వెల్లడించనుంది. తమిళనాట మొత్తం 234 స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఉదయం 7గంటలకే ప్రారంభమైన పోలింగ్ ప్రారంభం కాగా.. ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## హైకోర్టు తీర్పు పుణ్యం

# రేవంత్ రెడ్డిదే

రెండేళ్లు ఫామ్‌హౌస్‌లో పడుకుని ఇప్పుడు మళ్లీ కేసీఆర్ మోటార్లకు మీటర్లు అంటున్నారని కేంద్ర మంత్రి సెటైర్ విసిరారు. పదేళ్ల నుంచి అదే పాట పడుతున్న కేసీఆర్ ఒక్కరోజూ దాన్ని నిరూపించలేకపోయారని విమర్శించారు. మైక్ దొరికితే ఆయనంత మేధావి ఎవరూ లేరని కేసీఆర్ అనుకుంటారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క జీవోతో వాళ్ల సమస్యలు పరిష్కారం అయ్యేవని.. కానీ ఆర్టీసీ కార్మికులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

## ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాల వివరాలు మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి శ్రీహరిలు వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలకంగా చర్చ జరిగింది. సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేసిన ఆయన.. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రుల కమిటీతో చర్చలకు రావాలని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం కార్మిక సంఘాలతో భేటీ కానుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. ఇకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల వేతనాల్లో 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాలని కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అలాగే, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కూడా నిర్ణయించినట్లు చెప్పారు. ఆర్టీసీ సమ్మెపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. సమస్య పరిష్కారానికి ఐదుగురు మంత్రులతో కార్మిక సంఘాలతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. కార్మికులు క్షణికావేశానికి లోనుకావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, చర్చల ద్వారా పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అలాగే, రెవెన్యూ రిసోర్సెస్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కూడా కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు తొందరపడొద్దని, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. కార్మికులు ప్రాణాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే, కార్మికులు సంయమనం పాటించాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సరైంది కాదని, ఆర్టీసీ కార్మికుల పాత్ర రాష్ట్ర సాధనలో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. అలాగే, కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపైనా కూడా చర్చ జరిగింది. ఈ కేసులో సిబిఐ విచారణకు ఒత్తిడి తేవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇకపోతే గతంలో పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టింది.

# ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

## ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**గజ్వేల్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్)**

: సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ లోని 'ఆజాద్ - సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్,ఇన్నోవేషన్ సెంటర్'లో 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 'ది ఎక్స్ క్లూజివ్ లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ బేకర్ హ్యూస్'ను గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ 'బేకర్ హ్యూస్'...ఆయిల్ ఫీల్డ్ సర్వీసెస్/ ఎక్విప్ మెంట్(వోఎఫ్ సీఈ), ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ(ఐఈటీ), టెక్నాలజీ / డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. తాజాగా ప్రారంభమైన ఈ యూనిట్ లో బేకర్ హ్యూస్.... ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ విభాగానికి అవసరమైన హై ప్రెసిషన్ ఉత్పత్తులు తయారవుతాయి.
కొత్తగా 230 హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ కి ఉపాధి లభిస్తుంది. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' మరింత విశ్వవ్యాప్తం అవుతుంది.




# ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు కారిడార్

## డబుల్ డెక్కర్ కారిడార్‌తో ట్రాఫజక్‌కు చెక్

## ప్రాజెక్ట్‌పై అధికారులతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**



ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు నిర్మించతలపెట్టిన 7.1 కి.మీ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గురువారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సుదీర్ఘంగా సుమారు 4గంటల పాటు జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు,ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్,చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద మోహన్,ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిత్యం యాక్సిడెంట్స్ జరిగే ఈ ప్రాంతంలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సంకల్పించిందని మంత్రి అన్నారు. సుమారు 941 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ లో రాష్ట్ర వాటాగా 200కోట్లు ఇచ్చేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. నాగపూర్ తర్వాత ఇండియాలో చేపట్టే రెండో పెద్ద ప్రాజెక్ట్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఎల్బీనగర్,హయత్ నగర్ ప్రాంతాల్లోని 54 కాలనీల్లో నివసించే సుమారు 20లక్షల మంది ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని,హైదరాబాద్ - విజయవాడ దారిలో రాకపోకలు సాగించే లక్షల మంది 15నిమిషాల్లోపే సిటీ క్రాస్ చేస్తారని అన్నారు. ఎన్‌హెచ్ 65 రూట్ లో ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు విపరీతమైన రద్దీ ఏర్పడి,రోడ్ క్రాస్ చేసేటప్పుడు నిత్యం యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే సమీప కాలనీల్లో నివసించే ప్రజలు కింద సర్వీస్ రోడ్డు ద్వారా సులువుగా రోడ్డు దాటవచ్చు అని,ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయని చెప్పారు. దీనికి వీలైనంత త్వరగా సాంక్షన్స్ చేసుకొని,టెండర్ పక్రియ పూర్తి చేసేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు వార్షిక ప్రణాళికలో ఇప్పటికే పొందుపర్చామని కృష్ణ ప్రసాద్ తెలిపారు. కింద సర్వీస్ రోడ్డు, మధ్యలో జాతీయ రహదారి,పైన మెట్రో రైలు నిర్మాణం నేపథ్యంలో సాంకేతికంగా పిల్లర్ ఫౌండేషన్,స్టక్చర్స్, మెట్రో స్టేషన్స్ వంటి అంశాలపై చర్చించారు. పూర్తి నాణ్యతతో బలమైన పిల్లర్లు, రెగ్యులర్ ఎలివేటెడ్ కారిడార్ కంటే పటిష్టంగా,వెడల్పుగా డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్లు నిర్మించాలని ఈ సందర్భంగా చర్చించారు. ఈ నేపథ్యంలో ఒకే వర్క్ ఏజెన్సీ నిర్మాణ పనులు చేపడితే సమన్వయలోపం లాంటి ఇబ్బంది లేకుండా..త్వరగా పూర్తి చేసేందుకు వీలుగా ఉంటుందనే అభిప్రాయం మంత్రి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు మానిటరింగ్ చేయడానికి వీలుగా ఉంటుందనీ,పనులు కూడా సమాంతరంగా జరుగుతాయని మంత్రితో అధికారులు తమ అభిప్రాయాలను చెప్పారు. మంత్రి సూచన మేరకు అందుకు అనుగుణంగా చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద్ మోహన్ ప్రాజెక్ట్ కన్సెంట్ ఇచ్చేందుకు అంగీకరించారు. కన్‌స్టలెన్సీని పిలిచి డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ తయారు చేయాలని నిర్ణయించారు. అధికారులు తమ స్థాయిలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేస్తే.. వచ్చే వారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పనులు వెంటనే ప్రారంభించేలా విజ్ఞప్తి చేస్తానని చెప్పారు.

# కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు

## ఆర్టీసీ సమ్మెపై కేబినేట్ భేటీలో ప్రస్తావన

## నేడు చర్చలు జరపాలని డిప్యూటి సిఎంకు ఆదేశం

## అనాలోచిత చర్యలకు పాల్పడవద్దని శ్రీధర్ బాబు వినతి

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన కేబినెట్ భేటీలో మాట్లాడారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు తాము చిత్తశుద్ధితో ఉన్నామని.. ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. శుక్రవారం కార్మిక సంఘాలతో చర్చించాలని మంత్రులకు సీఎం సూచించారు. ఈక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు.. కార్మిక సంఘాలతో సమావేశం కానున్నారు. నర్సంపేటలో ఓ డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిన ఘటన నేపథ్యంలో సిఎం ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా తెలుస్తోంది. ఇదిలావుంటే ఆర్టీసీ కార్మికులు సంయమనం పాటించి... సమ్మె విరమించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తప్పకుండా చర్చలు జరుపుతుందని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని, ప్రాణాలు తీసుకునే అనాలోచిత చర్యలకు పాల్పడి మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. క్షణికావేశంతో కొత్త సమస్యలు వస్తాయని, ప్రేరేపిత శక్తుల ఒత్తిడికి బలి కావొద్దని కోరారు. కార్మికుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వెంటనే చర్చలకు ముందుకు రావాలని కార్మిక సంఘాల నేతలకు పిలుపునిచ్చారు. కార్మికులు ఆత్మనిబ్బరంతో ఉండాలని... ప్రభుత్వం తో చర్చల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మరోవైపు.. ఈయూ ఆఫీసులో ఆర్టీసీ జేఏసీ అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ వెంకన్న, వైస్ ఛైర్మన్ థామస్‌రెడ్డి తదుపరి కార్యాచరణ ప్రకటించారు. ఈ నెల 24న అన్ని డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల మౌన ప్రదర్శన, 25న అన్ని డిపోల్లో వంటవార్పు, 26న జిల్లాల్లో ఆర్టీసీ సంఘాల కార్మిక కవాతు, 27న ప్రజాప్రతినిధులకు వినతిపత్రాల అందజేత, అన్ని డిపోల్లో బతుకమ్మలతో మహిళా ఉద్యోగుల నిరసన, 29న డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శనలు ఉంటాయన్నారు.





# విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

## ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23(నేషనలిస్ట్ వాయిస్):**

విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. విద్యా సంవత్సరం ఆఖరి రోజు కావడంతో గురువారం నిమ్మల గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థులకు ప్రగతి నివేదికలను అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేటట్లుగా పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎండలో ఏ మాత్రం తిరగనీయకుండా వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఎక్కువగా మజ్జిగ నిమ్మరసం తాగించాలని అదేవిధంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు గణితములలో బాగా శ్రద్ధ వహించి చదవాలని స్టోరీ టెల్లింగ్ డ్రాయింగ్ లాంటి వాటిలో నైపుణ్యం సంపాదించాలని ఐదు సంవత్సరాలు నిండిన బడి ఈడు పిల్లలను ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థులను అన్ని సౌకర్యాలు కలిగి యున్న ప్రభుత్వ బడులలోనే చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్, పాఠశాల సిబ్బంది లావణ్య, రజిత, నరేష్ లతోపాటు తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పుస్తకాలు మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దుతాయి

## పసుపులేటి వీరబాబు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23(నేషనలిస్ట్ వాయిస్):**

పుస్తకాలు మనిషిని మహోన్నతునిగా తీర్చిదిద్దుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. పుస్తక దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు మనిషి జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. పఠనం ద్వారా జ్ఞానం పెరుగుతుందని సమాజంలో అవగాహన చైతన్యం కలుగుతాయని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత రోజుకు కనీసం ఒక గంట అయినా పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. డిజిటల్ యుగంలోనూ పుస్తకాల ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని గ్రంథాలయాలు జ్ఞానానికి ఆలయాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పాఠకులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని వీరబాబు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పఠన సంస్కృతి పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. గ్రంథాలయంలో చదివి ఎక్సైజ్ శాఖలో ఉద్యోగం సాధించిన ఉపేందర్రావు గ్రంథాలయానికి రూ.5000 విలువగల కూలర్ అందించడంతో చైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి.మణి మృదుల, విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.




# సీజ్ చేసిన ఇసుక బహిరంగ వేలం

## ప్రభుత్వానికి 5,44,000 ఆదాయం

**ఏర్గట్ల ఏప్రిల్ 23 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఎగట్ల మండలం దొంచంద గ్రామంలో సిజ్ చేసిన ఇసుకను గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో ఏర్గట్ల గ్రామానికి చెందిన కల్లెడ సదానందం అధికంగా ట్రిప్పుకు 2,720 రూపాయలు పడి ఇసుకను సొంతం చేసుకున్నారు మొత్తం రెండువందల ట్రిప్పులకు గాను 5,44, 000 రూపాయలు ప్రభుత్వానికి చెల్లించారాని ఇట్టి ఇసుకను ట్రాక్టర్ ల ద్వారా తరలించడానికి అనుమతి ఇవ్వడం జరిగిందని తహసీల్దార్ మల్లయ్య ఒ ప్రాకటనలో తెలిపారు



# తూప్రాన్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల చివరి రోజు పిటిఎం సమావేశం

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం






**తూప్రాన్, ఏప్రిల్ 23: నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

పాఠశాల చివరి రోజు సందర్భంగా తూప్రాన్ ఎం.పి.పి.ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన పేరెంట్-టీచర్ మీటింగ్ (పిటిఎం) సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల అభిప్రాయాలను స్వీకరించి, ప్రతి తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి, రెండో, మూడో బహుమతులను ఎంఈఓ డాక్టర్ పార్వతి సత్యనారాయణ చేతుల మీదుగా ప్రదానం చేశారు. అలాగే విద్యార్థుల ప్రగతి పత్రాలను కూడా అందజేశారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల క్రమశిక్షణ, ప్రధానోపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. లక్ష్మణ్ గారు బాధ్యతలు స్వీకరించిన తర్వాత పాఠశాలలో అన్ని వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం విద్యార్థుల ఇళ్లకు వెళ్లి చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించడం, టీవీ, మొబైల్ వినియోగం తగ్గించాలని సూచించడం ద్వారా విద్యార్థుల్లో మంచి మార్పు తీసుకువచ్చారని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ మాట్లాడుతూ, పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేట్ పాఠశాలలకు సమానంగా విద్యను అందిస్తున్నామని చెప్పారు. క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం, ఏఐ విద్య, పరిశుభ్రమైన వసతులు, ఆటలు, నృత్యం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఎంఈఓ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ, జిల్లాలోనే అత్యధిక విద్యార్థులు గల ప్రాథమిక పాఠశాలగా తూప్రాన్ ఎం.పి.పి.ఎస్ నిలుస్తోందన్నారు. ఉపాధ్యాయులు ఆంగ్లంలో సులభంగా బోధిస్తూ, క్రమం తప్పకుండా విద్యార్థుల హాజరు పెంచుతున్నారని ప్రశంసించారు. ఐదవ తరగతి విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలకే వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన రమ్య, మీనాక్షి, అఖిల్, నిఖిల్, కృతిక, పవిత్ర, సాయి, హర్షవర్ధన్‌లకు బహుమతులు ప్రదానం చేశారు. హరితహారం కమిటీకి చెందిన 10 మంది విద్యార్థులను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, దుర్గా, శ్రీవాణి, వనిత, రజిత, తిరుమల, అరుణ, నరేష్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే తల్లిదండ్రులు శ్రీనివాస్, సురేష్, లక్ష్మి, సునీత, భవాని, మాధురి, మమత, నర్సింలు, పద్మ తదితరులు హాజరయ్యారు.

# గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

## -ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరేలా సకల సదుపాయాలు కల్పిస్తున్నాం

## -మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి






**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 23(నేషనలిస్ట్ వాయిస్):**

విద్య వైద్యంతో పాటు గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేసి టీటీఆర్‌జేసీ బాలికల డార్మెటరీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇటీవలే రూ.2 కోట్లు 70 లక్షల వ్యయంతో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. పేదవారి పిల్లలు కూడా ధనికుల పిల్లలతో సమానంగా చదువుకోవాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. విద్య పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు అనేక నిదర్శనాలు ఉన్నాయని వివరించారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా మంచి ఆహారం తీసుకుంటూ మెరుగైన విద్యను అభ్యసించాలనే ఆశయంతో ప్రభుత్వం హాస్టళ్లలో ఉన్న బాలబాలికలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తోందన్నారు. ఇంటి వద్ద తల్లులు చేసే వంటల రుచిని గుర్తు చేసేలా పోషకాహారంతో కూడిన మెనూను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి రోజూ అందించే ఆహారం విషయమై స్పష్టమైన ప్రణాళికతో హాస్టళ్లలో సకల సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తుపై పూర్తి విశ్వాసంతో ఉందని వారు తమ కాళ్ల మీద నిలబడి దేశాన్ని ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగగలరని నమ్ముతున్నామని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరికీ చదువు ఆగిపోకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. పేదవారి పిల్లలు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.65 కోట్ల వ్యయంతో ఏటీసి కేంద్రాల ద్వారా వివిధ నైపుణ్యాలపై శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎలక్ట్రిషియన్ మెకానిక్ వంటి రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణల ద్వారా వారు స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వైద్య రంగంలో కూడా పేదవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని చెప్పారు. పేదల పక్షపాతిగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ప్రభుత్వం మీ కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి ఇంటర్మీడియట్‌లో శాతం వంద ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్ సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ తరఫున హృదయపూర్వకంగా అభినందించారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు. పినపాక నియోజకవర్గంలో కూడా ఈ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు గిరిజన అభివృద్ధి కోసం అదనంగా 1000 ఇళ్లు మంజూరు చేసి నియోజకవర్గంలోని 380 గ్రామాలకు సుమారు 4500 ఇళ్లు ఆమోదించామని వివరించారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని, “అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ” ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు.

భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డైట్ ఛార్జీలు పెంచి పోషకాహారం అందిస్తున్నదన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించబడు తున్నాయని ఈ అవకాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. తాగునీరు మరుగుదొడ్లు విద్యుత్ ఫర్నిచర్ వంటి వసతులను పూర్తి స్థాయిలో కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్లాసులు నిర్వహించి విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక నైపుణ్యాభివృద్ధి అంశాల్లో శిక్షణ అందించనున్నామని తెలిపారు. పేరెంట్స్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రుల్లో అవగాహన పెంచుతూ విద్యార్థుల డ్రాప్‌ఔట్ రేటును తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ ఈ విద్యాసంస్థలో ప్రస్తుతం 584 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. 16 గదులతో నిర్మించిన కొత్త డార్మెటరీ ద్వారా సుమారు 600 మందికి వసతి కల్పించగల సామర్థ్యం ఏర్పడిందన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉందని ఐఐటీ తదితర ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గిరిజన గురుకుల విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం రూ.53 కోట్లు మంజూరు చేయగా భద్రాచలం ఐటీడీఏకు రూ.6 కోట్లు, ఈ పాఠశాలకు రూ.25 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన పాఠశాలల్లో కూడా డిజిటల్ తరగతులు నిర్వహించేలా తగిన సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరారు.

ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పూనెం రమేష్,పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్,నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ 23.

ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్మల్ గ్రామీణ మండలం, డ్యాంగాపూర్ ప్రభుత్వ బాలుర ఆశ్రమం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల, పోషకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్ కు అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలోని సరస్వతి అమ్మవారి విగ్రహానికి కలెక్టర్, అధికారులు, పోషకులు కలిసి పూజలు చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. పోషకులు, తల్లిదండ్రుల సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ సమావేశాల వల్లనే పాఠశాల ప్రగతి ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థుల ప్రగతి వివరాలు కూడా ఈ సమావేశాల వల్ల తల్లిదండ్రులకు తెలుస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలవడం వల్ల పాఠశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందన్నారు. విద్యార్థులు అందరూ సెలవులు ముగియగానే సమయానికి పాఠశాలకు రావాలని అన్నారు. తల్లిదండ్రులు ఈ విషయంలో చొరవ చూపాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రహరీ గోడ సమస్య తొలగిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల నీటి సౌకర్యానికై బోరు వేస్తామని చెప్పారు. ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు అన్ని నైపుణ్యాలు, అర్హతలు ఉన్న ఉపాధ్యాయులతో విద్యాబోధన అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని వివరించారు. కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పిల్లలందరూ చదువులు,




ఆటల్లో అద్భుత ప్రతిభ చాటుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాల విద్యార్థులకు వార్షిక ప్రగతి నివేదికలు అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన, క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, బహుమతులు, జ్ఞాపికలు అందించారు.ఈ కార్యక్రమంలో డిటిడిఓ అంబాజీ, డీఈవో భోజన్న, సిపిఓ జీవరత్నం, తహసిల్దార్ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్ లు నవీన్, హరీష్, ఇతర అధికారులు, విద్యార్థుల పోషకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

## ప్రజావాణి ఫిర్యాదుపై స్పందించిన విద్యుత్ శాఖ

## గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన డీఈ రమేష్

నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి) పెర్గట్ల, ఏప్రిల్ 23:

మండలంలోని బట్టాపూర్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడ్ దయానంద్ గ్రామంలోని విద్యుత్ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా విద్యుత్ శాఖ డీఈ రమేష్ గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూషణవేణి ప్రవీణ్ యాదవ్, ఉప సర్పంచ్ దయానంద్, ట్రాన్స్‌కో ఏఈ సురేష్‌లతో కలిసి ఆయన గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో హైటెన్షన్ విద్యుత్ తీగలను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఎక్కడెక్కడ విద్యుత్ స్తంభాలు అవసరమున్నాయో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి వివరాలు సేకరించారు. గతంలో వేసిన అంచనాల ప్రకారం గ్రామం నుండి వైకుంఠధామం వరకు సింగిల్ ఫేజ్ విద్యుత్ తీగలు, స్తంభాలను మంజూరు చేసినట్లు డీఈ ఈ సందర్భంగా వెల్లడించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు 9,300 రూపాయలు చెల్లిస్తే ఒకరికైనా సరే 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేస్తామని, అలాగే నివాస గృహాలకు కిలోమీటర్ మేర ప్రభుత్వం ఉచితంగా స్తంభాలు, విద్యుత్ కనెక్షన్లు కల్పిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ సర్వేశ్వర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.






# ఆదర్శ పాఠశాలలో అలరించిన వార్షికోత్సవం

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాల నాణ్యమైన విద్యా సేవలతో విద్యార్థులు ఉన్నత విద్యలో రాణిస్తూ ఉద్యోగాల్లో స్థిరపడుతూ విద్యాలయానికి వన్నెతెచ్చారని గురువారము ప్రజాప్రతినిధులు వార్షికోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని పేర్కొన్నారు. ఏటేటా ఉత్తమ ఫలితాలతో పాఠశాల కళాశాల ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలను సాధిస్తుందని, 25 -26 విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు వివిధ రకాల పోటీలతో పాల్గొని జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి బహుమతులు కైవసం చేసుకోవడం గర్వకారణమని ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు మెమెంటోలతో ప్రశంసించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులతో చర్చించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణేష్, మాజీ ఎంపీటీసీ, అడ్వకేట్ సేర్యాల జగన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య, కిసాన్ నగర్ సర్పంచ్ రామరాజు, శ్రీరాంపూర్ సర్పంచ్, బాల్కొండ గ్రామ ఉపసర్పంచ్ రాజేందర్, సుదర్శన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతుకు మద్దతు ధర: కలెక్టర్ గరిమ అగ్రవాల్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్/సిరిసిల్ల


ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లె గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో కల్పించిన వసతులను పరిశీలించారు. ఎంత ధాన్యం వస్తుందని, గన్ని బ్యాగ్స్ పై నిర్వాహకులను ఆరా తీశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు. హమాలీలు ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో అన్ని వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ తో శుభ్రం చేయించాలని సూచించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం అన్ని వసతులు కల్పించాలని సూచించారు. కేటాయించిన మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. రానున్న సీజన్ లో రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, తహసీల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఏపీఎం, ఏవో పాల్గొన్నారు.



# నేడు మహబూబ్ నగర్ కు గవర్నర్, ఎంపీ రాక.

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా.

మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మహబూబ్ నగర్ లోని జిల్లా స్టేడియం గ్రౌండ్ లో జరిగే ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా విచేయుచున్న శుభసందర్భాన మీకు ఆహ్వానం పలుకుతూ,మీరందరు వచ్చి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బంగ్ల లక్ష్మి కాంత్ రెడ్డి బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో కోరారు.




# రోడ్డు భద్రత పాటించాలి..

## తల్లిదండ్రులకు విద్యార్థుల లేఖలు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బుధవారం ఎస్సై కే.శైలందర్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్, రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా సుమారు 150 మంది విద్యార్థులు తపాలా కార్డు ద్వారా వారి తల్లిదండ్రులకు సందేశం పంపారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రయోజనం, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రోడ్డు భద్రత జాగ్రత్తలు పాటించాలని, దీంతో రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ప్రతి ఒక్కరు గమ్యాన్ని సురక్షితంగా చేరుకుంటారని తపాలా కార్డులో సందేశం పంపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

## ప్రభుత్వం పేదల పక్షాన్నే పని చేస్తది: - మానాల మోహన్ రెడ్డి

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ

పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ ప్రభుత్వం పేదల పక్షాన్నే పని చేస్తుందని రాష్ట్ర సహకార సొసైటీ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బాల్కొండ నియోజవర్గంలోని కమ్మర్పల్లి వేల్పూరు మండలంలోని కోన సముందర్, లక్కోరా మరియు నర్సాపూర్ గ్రామలలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. లబ్ధిదారులు రేఖ భూమేశ్వర్ విజయ లక్ష్మి, మండల వాణి శేఖర్, పుష్ప మల్కాయ్య ల ఇందిరమ్మ గృహ ప్రవేశలలో పాల్గొన్నారు. నర్సాపూర్ గ్రామ సర్పంచ్ లతా శేఖర్, ఉపసర్పంచ్ రాజకుమార్, పాలకవర్గం మానాల మోహన్ రెడ్డిని ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హామీ మేరకు రాష్ట్రంలో ఉన్నటువంటి 119 నియోజవర్గంలో ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున నూతనంగా ఇల్లు నిర్మాణానికి సహకరించి బాల్కొండ నియోజకవర్గంలో కూడా 3500 పనులు ప్రారంభించి పూర్తయిన ఇండ్లకు గృహప్రవేశానికి రావడం చాలా



సంతోషంగా భావిస్తున్నాం ఎందుకంటే గతంలో పది ఏళ్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉండడానికి ఇల్లు లేని సందర్భంలో అక్కడక్కడ కొన్ని ఇల్లు తప్ప ఎక్కడ నిర్మించలేరు కానీ ఈరోజు ప్రతి ఒక్కరికి వారి కలని నిజం చేస్తూ ఐదు లక్షల రూపాయల సహాయం అందిస్తూ ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నందుకు ఈ నియోజవర్గంలో ఇల్లు నిర్మించుకున్న టువంటి లబ్ధిదారుల తరపున సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఇల్లు నిర్మించుకోవాలంటే ఇంట్లో పెద్ద అన్నగా రేవంత్ రెడ్డి, ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నందుకు లబ్ధిదారుల మాటల్లో ఆనందాన్ని చూస్తున్నాం కాబట్టి కచ్చితంగా ఈ ప్రభుత్వం పేదల పక్షాన పని చేస్తది త్వరలోనే మళ్లీ ప్రతి నియోజకవర్గంలో 3500 కేటాయించి మరొక 3500 కుటుంబాలకు అవకాశాన్ని కల్పిస్తున్నాం. అందుకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మహేష్ కుమార్ గౌడ్ కి సుదర్శన్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాలెపు నరసన్న ఏఎంసీ చైర్మన్ సంకట రవి, మండల ప్రెసిడెంట్, వేల్పూర్ మండల ప్రెసిడెంట్ నర్సారెడ్డి, లక్కోరా సర్పంచ్ దాసరి అపర్ణ రాజేశ్వర్, ఉప సర్పంచ్ ఆత్మరం బస్సాపురం లత శేఖర్, సర్పంచ్ నర్సాపూర్, కుకునూరు గ్రామ సర్పంచ్ భూమారెడ్డి, పడగల గ్రామ సర్పంచ్ రాజు, రాజకుమార్, ఉప సర్పంచ్ నర్సాపూర్, గణేష్, సంజీవ్, లింబాద్రి, రమేష్ గౌడ్, సర్పంచ్ రాములు, అనిల్ ఉప సర్పంచ్ చిన్నోల్లారెడ్డి కొనపూర్ సర్పంచ్ సామ మహేందర్, విలేజ్ ప్రెసిడెంట్, ఆర్మూర్ మోహన్ చిన్న హనుమాన్లు పోచంపల్లి రమేష్, వేల్పూర్ రమణ గౌరాయి నరేందర్ బట్టల హేమంతు, యూత్ కాంగ్రెస్, బాలేరవ్ శంకర్ ఉప సర్పంచ్ కొనసాముందర్, అబ్దుల్ రఫీ, పడిగేలా ప్రవీణ్, బట్టల సతీష్, మోర్తాడ్ నిరాజ్, పాలెం నవీన్ పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రగతి చక్రంపై నిర్లక్ష్యపు చీడ !

అధికారంలోకి రావడానికి అనేక హామీలు గుప్పించడం, తరవాత వాటిని విస్మరించడం పరిపాటిగా మారింది. అలవికాని హామీలు ఇవ్వడం, ప్రజలను మోసం చేయడం అలవాటు చేసుకున్నారు. బిఆర్ఎస్ బాటలోనే ఇప్పుడు కాంగ్రెస్ కూడా మోసాల దారిలో నడుస్తోంది. ఇచ్చిన హామీలను అమలు చేయలేక చతికిల పడింది.రాష్ట్ర ఆదాయం మొత్తాన్ని వడ్డీలు కట్టడానికే అన్నట్లుగా అప్పులు చేసి చూపారు. అప్పులతో తెలంగాణ చితికి పోతోంది. ఇందులో అన్ని పార్టీలతది ఒకటే దారిగా ఉంది. తెలంగాణ ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఆర్టీసి దాదాపు రెండునెలల పాటు సమ్మెకు దిగింది. వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న హామీని ఆనాడు కెసిఆర్, ఈనాడు రేవంత్ రెడ్డి ఇద్దరూ నిలబెట్టుకోలేక పోయారు. దూరదృష్టి లేక రవాణా శాఖ.. సమ్మెకు కారణమయ్యారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, వేతన సవరణ, బకాయిల చెల్లింపు సహా మొత్తం 32 అంశాలపై కార్మిక సంఘాల జేఏసీ ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలకు, ఆర్టీసీ యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చింది.. విజ్ఞాపనలు చేసింది. సమ్మెకు వేళయిన తరుణంలో మంగళవారం ఆగమేఘాలపై అధికారుల కమిటీ పేరుతో ప్రభుత్వం ఓ కంటి తుడుపు ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. ఏడాదిగా పట్టింపులేనితనం ప్రదర్శించి, ఇప్పుడు నాలుగు వారాల గడువు కోరటం విడ్డూరం.ఇలాంటి కాలయాపన కమిటీతో ఒరిగేదేమీ లేదని భావించిన కార్మికులు, సమస్యలు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పి, మంగళవారం అర్ధరాత్రి నుంచే సమ్మెకు వెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సు చక్రాలు ఆగిపోయాయి. 6,000 బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ప్రతి రోజూ 60 లక్షల మంది ప్రయాణించే ఆర్టీసీలో సమ్మెతో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు ఎండలు మండిపోతుంటే ప్రైవేటు వాహనాలు అందుబాటులో లేక ప్రయాణాలు ప్రయాసగా మారాయి. విద్యార్థులు, రోజువారీ, కూలీలు, ఉద్యోగులు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రజా రవాణాను ఆశ్రయించే ఇతర ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డిపోల వద్ద కార్మికుల ధర్నాలు, పోలీసులు అడ్డుకోవడంతో పలుచోట్ల ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ నష్టాల్లో సాగుతోంది. ఆర్టీసీ కార్మికులను ఒప్పించలేక, మెప్పించలేక చతికిలపడిన తీరు రేవంత్ సర్కార్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. మాటలు, ఆవేశంతో కూడిన ప్రసంగాలతో ప్రజలను ఎల్లకాలం బురిడీ కొట్టించలేమని అధికార కాంగ్రెస్ నేతలు గుర్తించాలి. నిత్యం అరకోటి మందికి పైగా ప్రయాణించే ప్రజారవాణా వ్యవస్థలో సమస్యల పరిష్కారం చూపడంలో రెండున్నరేళ్లుగా నిర్లక్ష్యం వహించారు. ప్రభుత్వం ఇంకా దాటవేత ధోరణి అవలంబించి సమస్యను జటిలం చేయకుండా సమ్మెకు కారణాలను గుర్తించి పరిష్కరించాలి. ఆర్టీసీ కార్మికుల,రాష్ట్ర ప్రజల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా సమ్మెకు సత్వరమే పరిష్కారం కనుగొనాలి. ఈ దిశగా సర్కార్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎన్నికల్లో డిక్లరేషన్లు, మ్యానిఫెస్టోలో హామీలు గుప్పించి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన హస్తం నేతలు పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు. ఇప్పుడు ప్రజా రవాణా వ్యవస్థ కూడా ఆ జాబితాలో చేరిపోయింది. హామీల అమలు, సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కార్మిక సంఘాలు సమ్మెబాట పట్టాయి. అధికారంలోకి రావటానికి కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను ఇప్పుడు మరచిపోయి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం కోసం ప్రణాళికను ప్రకటించినా ఆచరణలో పెట్టలేకపోయింది. తాము అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు పీఆర్సీ పరిధిలోకి తీసుకొస్తామని, ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని, ఖాళీలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీల మీద హామీలు గుప్పించింది. దీంతో ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ మాటలనునమ్మారు. రెండున్నరేండ్లు గడిచినా కాంగ్రెస్ సర్కార్ ఆర్టీసీ గురించి పట్టించుకోవట్లేదు. ఆరు గ్యారెంటీల్లోని ఒక గ్యారెంటీ అయిన మహాలక్ష్మి పథకంలో ఒక భాగమైన 'మహిళలకు ఆర్టీసీలో బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం' తీసుకొచ్చింది. కానీ ఆర్టీసీకి ప్రభుత్వం నిధులు ఇవ్వటంలేదు. ఇప్పుడు కార్మిక సంఘాల జేఏసీ అడుగుతున్న డిమాండ్లలో ఫ్రీ బస్ పథకం నిధుల విడుదల అంశం కీలకమైనది కావడం గమనార్హం. మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ లాభాల్లోకి దూసుకెళ్లిందని చెప్పుకొంటున్న ప్రభుత్వ పెద్దలు.. కార్మికుల సమస్యలు ఎందుకు పరిష్కరించటంలేదో చెప్పాలి. ఇకపోతే ఎన్నికల ముందు కాంగ్రెస్ నిరుద్యోగ మ్యానిఫెస్టోను ప్రకటించింది. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని చిక్కడపల్లి లైబ్రరీకి తీసుకువచ్చి నిరుద్యోగుల్లో ఆశలు పెంచింది. ప్రియాంక గాంధీతో సరూర్‌నగర్ స్టేడియంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించి నిరుద్యోగులను తమ వైపు తిప్పుకున్నది. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగుల్లో ఆశలు కల్పించారు. అది నిజమని నమ్మిన ఎంతోమంది బస్సు యాత్రలు నిర్వహించి ఆ పార్టీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేయడమే కాదు, ఏకంగా పత్తి చేలు, వ్యవసాయ బావుల వద్ద కూలీలు, రైతులను కలిసి, కాళ్లు మొక్కి కాంగ్రెస్‌కు ఓట్లు వేయించేలా తమ వంతు ప్రయత్నించారు. పదేండ్లపాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నాయకులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగమూ రాలేదు. ఇలా అనేక హామీలను ఇచ్చి, వాటిని మరిచారు. ఇప్పుడు గత ప్రభుత్వాన్ని తిట్టడం తప్ప రెండున్నరేళ్లుగా గట్టిగా చేసిన కార్యక్రమం ఒక్కటీ లేదు. హామీల అమలులో నిజాయితీ లేకుంటా గత బిఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది. పదేళ్లపాటు అధికారంలో ఉంటామన్న భరోసాకు ప్రజలు చెల్లచీటీ పలుకుతారని గుర్తించాలి.

# భగవద్గీత లోని కొన్ని మంచి మాటలు...



1. మనము మన పనిని ఫలితము ఆశించకుండా నిర్వర్తించాలి అనేది గీత చెప్పే మొదటి పాఠము. ఫలితము ఆశించకుండా మనస్ఫూర్తిగా పనిని నిర్వర్తిస్తే ఫలితము దానంతట అదే సిద్ధిస్తుంది అని గీత భోధిస్తుంది.

–2. శరీరము శాశ్వతము కాదు ఆత్మ మాత్రమే శాశ్వతము. మన శరీరము ఒక వస్త్రము వంటిది. వస్త్రము చినిగిపోయిన తరువాత కొత్త వస్త్రము ధరించినట్లు, ఆత్మ ఒక శరీరాన్ని వదలి కొత్త శరీరాన్ని ప్రవేశిస్తుందని కృష్ణ భగవానుడు చెపుతాడు.

3. ఈ ప్రపంచములోకి వచ్చినవారు ఏదో ఒక రోజు ఈ ప్రపంచాన్ని వీడి పోవలసినవారే. ఎవరు శాశ్వతము కాదు, కాబట్టి పుట్టుక ఎంత సహజమో చావు కూడా అంతే సహజమైనది. సత్యమే నిజమైనది శాశ్వతమైనది.

4. కోపమే అన్ని అనర్థాలకు మూలము. నరకానికి ఉండే ప్రధాన మూడు ద్వారాలలో కోపము ఒకటి. మిగిలిన రెండు మోహము, ఆశ. కోపము లో ఉన్న వ్యక్తి ఆలోచనారహితుడవుతాడు, అప్పుడు విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి పశువులా ప్రవర్తిస్తాడు.

–5. కర్మను అనుసరించేదే బుద్ధి. మనిషి తన జీవితకాలంలో కర్మలను అనుభవించాలి. –

–6. ఈ జగత్తులో మార్పు అనేది సహజము. కోటీశ్వరుడు యాచకుడిగాను, యాచకుడు కోటీశ్వరుడుగాను మారవచ్చు. ఏదీ శాశ్వతము కాదు. –

–7. ప్రతి మానవుడు ఖాళీ చేతులతో భూమిమీదకు వస్తాడు. ఖాళీ చేతులతోనే భూమిని వదలుతాడు. –

–8. నిత్య శంకితుడికి భూమి మీదగాని ఇక ఎక్కడైనా గాని సుఖ శాంతులు లభించవు. ముందు ఎవరైనా తన్ను తాను తెలుసుకొనే ప్రయత్నము చేయాలి. అప్పుడే సుఖ శాంతులకు దగ్గర అవుతాడు. సంతోషాన్ని పొందగలడు. –

9. కోరికలను జయించాలి లేదా అదుపుచేసుకోవాలి అప్పుడే మనస్సుకు ప్రశాంతత లభ్యము అవుతుంది. కోరికల వెంబడి పరిగెత్తినంత కాలము అశాంతి మాత్రమే దొరుకుతుంది. –

10. జరిగినది, జరుగుతున్నది, జరగబోయేది అంతా మన మంచికే అని నమ్మే వారికీ ఎప్పుడు మంచే జరుగుతుంది. మనము నిమిత్త మాత్రులము అంతా భగవంతుని చేతుల్లో వున్నది. మనము మన కర్మలను ఫలాపేక్ష లేకుండా నిర్వహించాలి అన్న కర్మ సిద్ధాంతాన్ని నమ్మే వారికీ ఎప్పుడు మంచే జరుగుతుంది. –

11. ఏ పనైనా కష్టపడితేనే పూర్తవుతుంది... కలలు కంటూ కూర్చుంటే అణువంతైనా ముందుకు సాగదు... సింహం నోరు తెరుచుకుని కుర్చున్నంత మాత్రాన వన్య మృగం దాని నోటి దగ్గరకి వస్తుందా...?–

12. మనస్సును స్వాధీనపరచుకున్న వాడికి తన మనస్సే బంధువు. మనస్సును జయించలేని వాడికి మనస్సే ప్రబల శత్రువులాగా ప్రవర్తిస్తుంది. –

–13. భగవద్గీత లో స్పష్టంగా వ్రాసి ఉంది!! దేనికి నిరాశ చెందక కృంగిపోవలసిన అవసరం లేదని!! బలహీనంగా ఉన్నవి నీ పరిస్థితులు మాత్రమే!!! నీవు కాదని!!!–

–14. దాచిపెట్టిన ధనం పరులపాలు. అందమైన దేహం అగ్నిపాలు. అస్థికలన్నీ గంగ పాలు. కొడుకు పెట్టిన తద్దినం కుడు కాకుల పాలు. నీవు ఇష్టంగా వాడిన వస్తువులు ఎవరిపాలో? కానీ నువ్వు చేసిన ధాన, ధర్మాల పుణ్యఫలం మాత్రమే నీ పాలు. ఇది తెలుసుకొని అందరూ బతికితే ప్రపంచమంతా శాంతి పాలు. –

–15. మనిషి భూమిపై తన ధనాన్ని లెక్కిస్తూ ఉంటాడు. నిన్నటికి ఈరోజుకి నా ధనమెంత పెరిగింది అని. పైనుండి దేవుడు నవ్వుతూ మనిషి ఆయుష్షు లెక్కిస్తూ ఉంటాడు. నిన్నటికి ఈరోజుకి నీ ఆయుష్షు ఇంత తరిగింది అని. –

–16. భగవద్గీత కు మించిన స్నేహితుడు–––కాలాన్ని మించిన గురువు–––ఎక్కడ దొరకడు. –

–17. గెలిచినవాడు ఆనందంగా ఉంటాడు, ఓడినవాడు విచారంగా ఉంటాడు, అవి రెండూ శాశ్వితం కాదని తెలిసిన వాడు నిరంతరం సుఖంగా, శాంతంగా, సంతృప్తిగా ఉంటాడు. –

–18. ప్రతి ఒక్కరిలో ఉండే ఆత్మ ఒక్కటే, ఒకరిని ద్వేషిస్తున్నాం అంటే, తనని తాను ద్వేషించుకుంటున్నట్లే. కష్టపడినచో పని పూర్తి అవుతుంది, కలలు కంటూ కూర్చుంటే జీవిత కలం వృధా అవుతుంది. –

–19. ఈ లోకం కటిలో కలిసిపోయిన వారిని గుర్తుపెట్టుకోదు; పది మంది గుండెలో నిలిచినా వారిని మాత్రమే చిరకాలం గుర్తుపెట్టుకుంటారు. నీదంటూ ఏదీ లేదు. నువ్వు మరణించిన తరువాత దేన్నీ తీసుకెళ్లలేవు ––– భౌతిక, అవాస్తవిక అంశాలు అన్నీ ఇక్కడే వదిలి వెళ్లాలి. –

–20. జననం మరణం సహజం. ఎవరు వీటి నుండి తప్పించుకోలేరు. వివేకం కలిగిన వారు వీటి గురించి ఆలోచించారు. జీవితం అనేది యుద్ధం లాంటిది ––– పోరాడి గెలవాలి. ప్రయత్నిస్తే గెలవలేనిది అంటూ ఏది లేదు. –

–21. అతిగా స్పందించడం–––అది కోపం, అతి ప్రేమ, అతి లోభం... ఇలా ఏ అతి మంచిది కాదు. ప్రతి విషయంలో స్థిరంగా ఉండు. స్థిత ప్రజ్ఞతతో జీవించు. –

–22. నానావిధాలైన అనేక మాటలు వినడం వల్ల చలించిన నీ మనస్సు, నిశ్చలంగా ఉన్నప్పుడు మాత్రమే నీవు ఆత్మజ్ఞానం పొందుతావు. –

–23. నేను అన్ని ప్రాణుల హృదయాలలో ఉంటాను. ప్రాణుల సృష్టి, స్థితి, లయలు నేనే. –

–24. ఆత్మ ఛేధింపబడజాలదు, దహింపబడజాలదు, తడుపబడజాలదు. –

–25. మరణం అనివార్యం. పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక తప్పదు. ఎవరు అమరులు కాదు. –

–26. అందరిలో ఉండే ఆత్మ ఒకటే––– కాబట్టి ఒకరిని ద్వేషించడం అనేది తనను తాను ద్వేషించుకోవడమే. –

–27. ఎవరైతే అనన్య భక్తితో నన్నే సేవిస్తుంటారో, నిరంతరం చింతన చేస్తూ ఉంటారో, అటువంటి వారి యోగ క్షేమాలను నేనే స్వయంగా చూసు కుంటాను. –

–28. ఓడిపోయావని బాధించకు. మరల ప్రయత్నించి చూడు. ఈసారి విజయం నీతోడు వస్తుంది. –

–29. కుండలు వేరైనా మట్టి ఒక్కటే. నగలు వేరైనా బంగారం ఒక్కటే. అలాగే దేహాలు వేరైనా పరమాత్మ ఒక్కటే. ఇవన్నీ తెలుసుకున్న వాడే జ్ఞానీ. –

–30. గుర్తుంచుకో... ఏం జరిగినా అంతా మన మంచికే జరుగుతుంది. ఇప్పుడు ఏమి జరుగుతోందో అదే మంచికే. భవిష్యత్తులో జరగబోయేది కూడా మంచికేనని నమ్ము. –

–31. మానసిక శాంతి లేని జీవితం వృధా. కోపం బుద్ధిని మందగిస్తుంది మరియు జీవితాన్ని నాశనం చేస్తుంది. –

–32. జీవితంలో ఏది ఎప్పుడు రావాలో అప్పుడే వస్తుంది. ఏది ఎంతకాలం నీతో ఉండాలో అంతవరకే ఉంటుంది. ఏదీ ఎప్పుడు వదిలిపోవాలో అప్పుడే పోతుంది. ఇందులో దేన్ని నువ్వు ఆపలేవు. నీ చేతిలో ఉన్నది ఒక్కటే–––ఉన్నంత వరకు నీతో ఉన్న వాటి విలువ తెలుసుకొని జీవించడమే. –

–33. నీ తప్పు లేకున్నా నిన్ను ఎవరైనా బాధపెట్టిన... నీకు ప్రతీకారం తీర్చుకోవడం చేతకాకపోయినా కాలం తప్పక శిక్షిస్తుంది. –

34. దేనికి భయపడవద్దు. మానవ జన్మ అనేది అనేక బాధలతో కూడుకున్నది. భగవంతుని నామాన్ని జపిస్తూ ప్రతి కష్టాన్ని ఓర్పుతో భరించాలి. సాక్షాత్తూ భగవంతుడే మానవునిగా పుట్టినా కూడా ఈ బాధలనుంచి తప్పించుకోలేదు. –

35. నిగ్రహం లేనివాడికి వివేకం ఉండదు. యుక్తుడు కాని వానికి ధ్యానం కుదరదు. ధ్యానం లేనివాడికి శాంతి లేదు. శాంతి లేనివాడికి సుఖమెక్కడ?–

36. గురువులు ఎందరో, సద్గురువులు ఎందరో, మార్గాలు ఎన్నో, బోధలు ఎన్నో... కానీ గురువులకు గురువు అయిన జగద్గురువు ఒక్కరే. గీత తెలుపని మార్గాలు లేవు, బోధలు లేవు, సాధన లేదు. –

37. అభ్యాసం కంటే జ్ఞానం, దానికంటే ధ్యానం, దానికన్నా కర్మఫల త్యాగం శ్రేష్టమైనవి. త్యాగవల్లనే శాంతి కలుగుతుంది. –

–38. ఈ మనస్సు చాలా చంచలమైనది, అల్లకల్లోలమైనది, బలమైనది, మూర్ఖమైనది. దీనిని నిగ్రహించడం వీచే గాలిని నియంత్రించటం కన్నా కష్టం అని అర్జునుడు అన్నాడు. –

–39. దుఃఖం పిరికివాని లక్షణం. అది శక్తి సామర్థ్యాలను నశింపజేస్తుంది. ఆలోచనాశక్తి, జ్ఞానాన్ని నశింప చేస్తుంది. దుఃఖాన్ని జయించిన వాడు విజయం సాధిస్తాడు. –

–40. అగ్నిని పొగ ఆవరించినట్లు, అద్దాన్ని దుమ్ము కప్పినట్లు, గర్భ శిశువును మావి కప్పినట్లు ––– జ్ఞానాన్ని కామం కప్పేస్తుంది. –

–41. నీ మనస్సు శక్తిచే నీవు నిన్ను నీవే ఉద్ధరించుకో. పతనమవకుము. ఎందుకంటే మనస్సే మిత్రుడు, మనస్సే శత్రువు అవుతుంది. –

–42. జ్ఞానం, విశ్వాసం లేని వారు మరియు అనుమానం పడేవారు పతనమవుతారు. విశ్వాసం లేక సందేహించే వారికి ఈ లోకంలో, పరలోకంలో సుఖముండదు. –

–43. జీవితం అనే యుద్ధంలో గెలవడానికి భగవద్గీతను మించిన ఆయుధం లేదు. –

–44. తెలివి, జ్ఞానం, మోహరాహిత్యం, ఓర్పు, సత్యం, మనోనిగ్రహం, సుఖదుఃఖాలు, ఉండటం––లేకపోవటం, భయభయాలు–––నా వలన కలుగుతాయి. –

45. ఈ లోకంలో ప్రతి ఒక్కరికి తమ తెలివిపై గర్వం ఉంటుంది. కానీ తమలోని 'గర్వం' తెలుసుకునే తెలివి ఎవరికీ ఉండదు. –

–46. జీవితంలో వయసుండగానే భగవద్గీత చదవాలి. చివర్లో చదివితే ఆచరించేందుకు జీవితం మిగలదు. –

–47. దుఃఖం వచ్చినప్పుడు దిగులు చెందనివాడు, సుఖం వచ్చినప్పుడు ఉప్పొంగనివాడు, రాగ––భయ––క్రోధాలు లేనివాడు స్థితప్రజ్ఞుడు. –

–48. నువ్వు కోరితే కోరినదే ఇస్తాను; కోరకపోతే నీకు అవసరమైనదే ఇస్తాను. –

–49. నీ పని నీవు చక్కగా చేసుకుంటూ పో... ఫలితాన్ని మాత్రం నాకు వదిలేయు. –

–50. నా దేశం భగవద్గీత. నా దేశం అగ్నిపునీత సీత. నా దేశం కరుణాతరంగా. నా దేశం సంస్కార గంగ. భగవద్గీత ఆచరిద్దాము–––ఆరాదిద్దాం. –

# కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి: అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్/ సిరిసిల్ల**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గురువారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి, మల్లారం, వేములవాడ పట్టణంలోని బాలా నగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు? ఆన్ లైన్ లో వెంటనే నమోదు చేశారా లేదా? అనే వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసున్నారు. రైతుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. తేమ శాతాన్ని పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

### ధాన్యం ఎప్పటికప్పుడు దింపుకోవాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దింపుకోవాలి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ రైస్ మిల్ నిర్వాహకులకు సూచించారు. మర్రిపల్లిలోని మణికంఠ ఇండస్ట్రీస్, మారుతి ఇండస్ట్రీస్ లు, వేములవాడ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలన్నారు.

# శ్రీ భగీరథ మహర్షికి జిల్లా కలెక్టర్ ఘన నివాళి

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్/ సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ముందుగా శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, డిఏఓ అఫ్జల్ బేగం, కుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లె, గోపాల్ పల్లి, గూడూర్ గ్రామాల్లో గురువారము ఏఎంసీ చైర్మన్ రాణీ నర్సింలు, వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్రెడ్డి, తాసిల్దార్ ఫారుక్, ఆయా గ్రామాల సర్పంచ్లతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రఘు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెల్కుల రామ్ రెడ్డి, డైరెక్టర్ క్యారం రాజు, సెస్ మాజీ డైరెక్టర్ విజయ రామారావు, ముస్తాబాద్ ఉప సర్పంచ్ తాళ్ళ విజయ్ రెడ్డి, ఏపిఎం దశరథం, సీసీలు శోభన్ బాబు, పద్మ కొనుగోలు, సెంటర్ నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు



# డ్రైనేజీ నిర్మాణంతో ఆరోగ్యకరమైన వాతావరణం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ సమస్యను సర్పంచ్ బైతీ దుర్గమ్మ పాలకవర్గం పరిష్కరించడంతో కాలనీ వాసులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఆ కాలనీలో దుర్గంధ వాతావరణం కనుమరుగు అయింది. డ్రైనేజీ నిర్మాణంతో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంది.



# ఆదిలాబాద్‌లో కళా అకాడమీ' ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ పట్టణంలో గురువారం స్థానిక టీచర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కళా అకాడమీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ అకాడమీలో గ్రాఫిక్ డిజైనింగ్,డిజిటల్ మార్కెటింగ్,వీడియో ఎడిటింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక యువత ప్రతిభను వెలికితీసేందుకు,యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఇటువంటి శిక్షణా కేంద్రాల అవసరం ఉందని హర్షం వ్యక్తం చేశారు.అకాడమీ నిర్వాహకుల చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రోషన్ కేంద్రే,గణేష్ కేంద్రే,వైష్ణవి,బిఆర్ఎస్ సీనియర్ నేత యూనుస్ అక్బాని,ఇతర ప్రముఖులు,ఫ్యాకల్టీలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

## అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్

**నేషనలిస్ట్ వాయిస్, దేవరకద్ర**



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పాలమూరు విశ్వ విద్యాలయం లిఅసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్. రవికుమార్లి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఆ పాఠశాల హెచ్ యం ఎస్. కల్పన అధ్యక్షతన జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల(పి టి యం ) సమావేశం, ప్రగతి పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమానికి పి యు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రవి కుమార్,గ్రామ సర్పంచ్ పెద్ద మోని లక్ష్మీ ఆంజనేయు లు, ఉప సర్పంచ్ కవిత నాగేశ్వర్ రెడ్డి, ఎ ఎ పి సి చైర్మన్ వాకిటి అరుణ లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లిఅసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి కుమార్లి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని అన్నారు. ప్రతి సబ్జెక్ట్ లో తగిన అర్హతలు, మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మకమైన అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రగతి కి ప్రభుత్వం అన్ని విధాల సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువు కొని పాఠశాల కు, తల్లి దండ్రులకు గ్రామానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలని సూచించారు.గ్రామ సర్పంచ్ పెద్ద మోని లక్ష్మీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు, పేదల విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువు లో రాణించాలని కోరారు. ఉప సర్పంచ్ కవిత నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదువు కోవాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో విద్యాభివృద్ధికి చేపట్టిన విద్యా సామాజిక కార్యక్రమాలను వివరించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ( 2026-27) బడి ఈడు కలిగిన ప్రతి ఒక్కరినీప్రభుత్వ బడి లో చేర్చాలని కోరారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆరోగ్య రక్షణకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

లిప్రగతి పత్రాల ప్రదానం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల లో 2025-26 విద్యా సంవత్సరంలో ఒకటి నుంచి 5 వ తరగతి వరకు విద్యను అభ్యసించి పై తరగతులకు ఉత్తీర్ణతను విద్యార్థుల కు ప్రగతి పత్రాలను ప్రదానం చేశారు. కాగా ముఖ్య అతిథులు గా హాజరైన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి కుమార్ ను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 5 వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తాము చదువుకున్న పాఠశాలకు గుర్తుగా గోడ గడియారంను బహూకరించారు. ఇదిలా ఉండగా 5వ తరగతి విద్యార్థులకు 4 వ తరగతి విద్యార్థులు జ్ఞాపికలను అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం ఎస్. కల్పన, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, విద్యా వాలిశీటర్ వెంకట్రాములు, విద్యాభిమానులు పెద్ద మోని ఆంజనేయులు,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు హామీదుల్లా అన్వర్ కు సన్మానం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ సీనియర్ జర్నలిస్ట్ మరియు 'రహెనుమా -ఎ-డెక్కన్' దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ ముహమ్మద్ హామీదుల్లా అన్వర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ షాహిద్ అహ్మద్ తవకల్ నివాసంలో,"సియాసత్" ఉర్దూ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ మెహబూబ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉర్దూ జర్నలిస్టులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉర్దూ జర్నలిస్టుల బృందంలో ముహమ్మద్ షాహిద్ అహ్మద్ తవకల్,మెహబూబ్ ఖాన్, మీర్జా ముజ్తబా బేగ్,ఆసిఫుద్దీన్,ఖిజర్ అహ్మద్ యాఫై,అస్మత్ అలీ,అమీమ్ షరీఫ్,ముహమ్మద్ మోసిన్,ముహమ్మద్ షఫీ మరియు అష్ఫాక్ అహ్మద్ ఉన్నారు.సమాచార,పౌర సంబంధాల కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ చేత మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన ముహమ్మద్ హామీదుల్లా అన్వర్‌కు అందరూ శాలువా కప్పి,పూలమాలవేసి,పూల బొకే ను అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ,ముహమ్మద్ హామీదుల్లా అన్వర్ సుదీర్ఘ పాత్రికేయ సేవలను దృష్టిలో ఉంచుకుని,ఆయనను ఈ కమిటీలో చేర్చడం ఆదిలాబాద్ ఉర్దూ పాత్రికేయులకు గర్వకారణమని అన్నారు.అక్రిడిటేషన్ కమిటీ సమావేశాలలో అన్వర్ సాబ్ పాత్రికేయుల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించి,వాటి పరిష్కారం కోసం వారికి పూర్తి ప్రాతినిధ్యం వహిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముహమ్మద్ హామీదుల్లా అన్వర్,తనను అభినందించిన పాత్రికేయులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఆదిలాబాద్‌లోని ఉర్దూ పాత్రికేయుల ఐక్యతే వారి విజయానికి అసలైన కారణమని ఆయన అన్నారు.పాత్రికేయుల సమస్యలను పరిష్కరించడానికి,వారి హక్కులను పరిరక్షించడానికి భవిష్యత్తులో కూడా తన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ఆయన హామీ ఇచ్చారు.



# సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ - కంది శ్రీనివాస రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :**

నియోజక వర్గ ప్రజలకు ఎప్పుడు ఏ అవరమొచ్చినా తాను అండగా ఉంటానని వారి సమస్యల పరిష్కారం కోసమే ప్రతీ వారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం పట్టణం లోని తన క్యాంపు కార్యాలయం ప్రజా సేవ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కు ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి హాజరయ్యారు.నియోజకవర్గంలోని పలు ప్రాంతాలనుండి తరలివచ్చిన ప్రజలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజాదర్బార్ లో తమ సొంత సమస్యలు,గ్రామ సమస్యలు,వార్డు,కాలనీల సమస్యల పై ఆయనకు దరఖాస్తులు సమర్పించారు.ప్రజాదర్బార్ లో ఏర్పాటు చేసిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అప్లికేషన్ల డాటాను ఎప్పటికప్పుడు భద్రపరిచి క్లీయరెన్స్ అప్డేట్ తెలుసుకునే అవకాశముందన్నారు.ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారం కోసం శాయ శక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సంతోష్ రావు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలు పాల్గొన్నారు.



# బాలికల విద్యాభివృద్దే ప్రభుత్వం లక్ష్యం. - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :**

వెనుకబడిన తరగతుల బాలికలకు నాణ్యమైన విద్యను అందించి,వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు.గురువారం 99 రోజుల 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' సంక్షేమ వారోత్సవాలలో భాగంగా,తాంసి మండలం బండల్ నాగాపూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ నివాస పాఠశాల/జూనియర్ కళాశాల (బాలికలు)లో పేరెంట్స్ టీచర్స్ సమావేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,బాలికలకు నాణ్యమైన విద్యను అందించి,వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని,వారికీ అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు.కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు ఉచిత వసతి,పౌష్టికాహారం అందించడంతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థినులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసువాలని అన్నారు.అనంతరం తరగతుల వారిగా పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు,పాఠశాలకు అత్యధిక హాజరు శాతం ఉన్న



విద్యార్థినులను,వారి తల్లిదండ్రులను కలెక్టర్ శాలువాలు కప్పి,ప్రశంసా పత్రాలను అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అసుమతి, హసీల్దార్ లక్ష్మి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినులు,వారి తల్లిదండ్రులు,ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీయంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కంది శ్రీనివాస రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :**

పేద బడుగు బలహీన వర్గాల సంక్షేం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఆయన గురువారం తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషతో కలిసి లబ్ధిదారులకు అందించారు.సీయంఆర్ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసామని ఆసుపత్రుల్లో డబ్బులు పెట్టి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మూడోరోజు సింగపూర్‌లో మంత్రుల పర్యటన

## ప్రతిష్టాత్మకమైన పీఎస్‌ఏను సందర్శించిన బృందం

**అమరావతి,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం సింగపూర్‌లో మూడో రోజు గురువారం పర్యటిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పీఎస్‌ఏను సందర్శించింది. పోర్టు నిర్వహణలో అత్యాధునిక సాంకేతికతను ఏ విధంగా వినియోగిస్తున్నారో మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింగపూర్‌లోని ఖాం ఆధ్వర్యంలో నడుస్తున్న టువాస్ (÷ుజం÷ూ) పోర్ట్.. 2040 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆటోమేటెడ్ టెర్మినల్‌గా రికార్డు సృష్టించబోతోంది. ఈ పోర్టులో అమలవుతున్న వినూత్న పద్ధతులను మంత్రుల బృందం ప్రత్యేకంగా అధ్యయనం చేసింది. పోర్టులో కంటైనర్లను ఒక చోటు నుంచి మరొక చోటికి తరలించడానికి ఉపయోగిస్తున్న డ్రైవర్ లేని ఎలక్ట్రిక్ వాహనాల పనితీరును చూసి మంత్రులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భారీ క్రేన్లను ఆపరేటర్లు నేరుగా కాకుండా.. రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రించే విధానాన్ని పరిశీలించారు. షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్మార్ట్ వ్యవస్థల ద్వారా కార్యకలాపాలను ఎలా వేగవంతం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ అధ్యయన పర్యటనలో రాష్ట్ర మంత్రులు నారాయణ, బి.సి. జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# అనంతలో హనీట్రాప్ ముఠా

## ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**అనంతపురం,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

అనంతపురంలో గత కొంతకాలంగా ప్రముఖులే లక్ష్యంగా సాగుతున్న హనీట్రాప్ ముఠా వ్యవహారం బట్టబయలైంది. హనీ ట్రాప్ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసుకు సంబంధించి మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. కింగ్ రంగమ్మ నాయుడు అలియాస్ చిన్ని నాయుడమ్మతో పాటూ దబ్బర రాజేష్, జయలక్ష్మి, మల్లేశ్వరి, అనంత కుమారిని అరెస్ట్ చేశారు. ఉదయ్ భాస్కర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ ముఠా ఇప్పటివరకు పలువురిని హనీ ట్రాప్ చేసి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. 'మల్లేశ్వరి, రంగమ్మ నాయుడు పథకం ప్రకారం అమాయకులను, బాగా డబ్బున్నవాళ్లకు వల వేసి ట్రాప్ చేసేవారు. ఆపై బెదిరింపులకు పాల్పడి లక్షలాది రూపాయలు వసూలు చేసేవారు. నిందితుల వద్ద నుంచి రూ.13 లక్షల నగదు, రెండు కత్తులు, అలాగే ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకున్నాం. అయితే, హనీ ట్రాప్‌కు గురైన బాధితులు కేసులు నమోదు చేయడానికి ముందుకు రావడం లేదు. ఎవరైనా ముందుకు వస్తే.. వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం. ఈ కేసుకు రాజకీయ పార్టీలతో ఎలాంటి సంబంధం లేదు. కొందరు నాయకులతో నిందితులు ఫొటోలు దిగిన విషయాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని అపోహలు సృష్టించవద్దని అన్నారు.

# అనంతబాబు కోవర్టుగా పోలీస్

## సిఐ రవికుమార్‌ను బదిలీ చేసిన ఏలూరు ఐజి

**కాకినాడ,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు పోలీసుశాఖ రహస్య సమాచారం అందిస్తున్నారనే ఆరోపణలపై కాకినాడ జిల్లా సర్పవరం పీఎస్ ఇన్‌ఛార్జి సీఐ రవికుమార్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఆయన్ను విధుల నుంచి తప్పించి.. వీఆర్‌కు పంపిస్తూ ఏలూరు రేంజ్ ఐజీ ఆదేశాలు జారీ చేశారు. దళిత యువకుడు, డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో అనంతబాబు ప్రధాన నిందితుడిగా ఉన్నారు. పోలీసుల దర్యాప్తునకు సంబంధించిన సమాచారం లీక్ చేశారని సీఐపై ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఉన్నతాధికారులు ఆయనపై చర్యలు తీసుకున్నారు.మరోవైపు.. ఎమ్మెల్సీ అనంతబాబును తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఇంద్రపాలెం అంబేడ్కర్ జంక్షన్ వద్ద కూటమి నేతలు ఆందోళన చేపట్టారు. కాకినాడ రూరల్ తెదేపా, జనసేన నేతలు రాస్తారోకో నిర్వహించారు.

# అక్రమాస్తుల కేసులో ఎసిబి కోర్టు కీలక నిర్ణయం

## అసిస్టెంట్ కమిషనర్ శాంతికి రెండ్రోజుల కస్టడీ

**విజయవాడ,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కాళింగిరి శాంతికి సంబంధించి విజయవాడ ఏసీబీ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆమెను మరోసారి రెండు రోజుల పాటు ఏసీబీ కస్టడీకి అప్పగిస్తూ కోర్టు అనుమతినిచ్చింది. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న శాంతిని, తదుపరి విచారణ నిమిత్తం తమ కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ అధికారులు కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం శుక్ర,శనివారాల్లో రెండు రోజుల పాటు శాంతిని ఏసీబీ కస్టడీకి తీసుకునేందుకు అనుమతించింది. ఆమె అక్రమంగా కూడబెట్టినట్లుగా భావిస్తున్న ఆస్తులు, బినామీ వ్యవహారాల గురించి అధికారులు ఆమెను లోతుగా ప్రశ్నించనున్నారు. ఈ నెల ప్రారంభంలో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో శాంతికి సంబంధించి భారీగా అక్రమ ఆస్తులు వెలుగు చూశాయి. తాడేపల్లి, విశాఖపట్నం సహా పలు చోట్ల నిర్వహించిన సోదాల్లో సుమారు 770 గ్రాముల బంగారం, 3 కిలోల వెండి, ఒక భవనం, ఎ÷–లాట్లు, కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే ఆమె రిమాండ్‌ను మే 5వ తేదీ వరకు కోర్టు పొడిగించిన సంగతి తెలిసిందే. అక్రమాస్తుల కేసులో అరెస్ట్ అయిన నేపథ్యంలో, నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఆమెను ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసింది. 2020లో దేవాదాయ శాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా చేరిన శాంతి, గతంలో కూడా కొన్ని వివాదాల కారణంగా సస్పెన్షన్‌కు గురై, ఇటీవలే విధుల్లో చేరాల్సి ఉండగా ఈ కేసులో చిక్కుకున్నారు. ఏసీబీ అధికారులు ఈ రెండు రోజుల కస్టడీలో మరిన్ని కీలక ఆధారాలు సేకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ

## మంత్రి సవిత సంచలన వ్యాఖ్యలు

**అమరావతి,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

సమాజం కోసం మంచి చేసే నాయకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ తెలుగుదేశం అయితే హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ అంటూ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. హత్యలు చేయటం, సాక్షుల్ని బెదిరించటం, రేటు మాట్లాడటం, కుటుంబసభ్యులను, జడ్జిలను కూడా బెదిరించాలని చూడటం జగన్‌కు అలవాటు అంటూ మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తరహాలోనే వైసీపీ నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తండ్రి శవం పెట్టుకుని రాజకీయం చేయటం, బాబాయ్ గొడ్డలి పోటు ఘటనలను ఇప్పటికే చూశామని మంత్రి తెలిపారు. చంపటం, రౌడీలను, గూండాలను తయారు చేయటమే వైసీపీ పనిగా పెట్టుకుందన్నారు మంత్రి. అనంత బాబును జగన్ నెత్తిన పెట్టుకోవటంతోనే దళితుడైన సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సైకో తనానికి పరాకాష్టగా అనంత బాబు వ్యవహారం ఉందన్నారు. సుబ్రహ్మణ్యం హత్య కేసు నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రభుత్వం వదలదని స్పష్టం చేశారు. గతంలో ఏమరపాటు ఉండి ఉండొచ్చేమో కానీ ఇప్పుడు ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు. జగన్ వల్ల బలయ్యేవారిలో బీసీలు, దళితులే ఎక్కువ మంది ఉన్నారని మంత్రి సవిత పేర్కొన్నారు.




# హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలను సహించం

## చట్టపరమైన చర్యలకోసం పోరాడుతుంటాం

## టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి హెచ్చరిక

**తిరుపతి,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలపై హిందూ దేవుళ్లపై అవమానకర వ్యాఖ్యలు పెరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ అంశంలో న్యాయస్థానాలను ఆశ్రయించి భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 298 ప్రకారం కేసులు వేస్తామని భాను ప్రకాశ్ హెచ్చరించారు. ఇటీవల అలాంటి వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు ప్రకాశ్ రాజ్‌పై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేసినట్లు భాను ప్రకాశ్ రెడ్డి గుర్తు చేశారు. సోషల్ మీడియా ద్వారా హిందూ దేవతలపై విమర్శలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు. కొంతమంది హిందూ ధర్మంపై విషం చిమ్ముతూ సోషల్ మీడియా ద్వారా డబ్బులు సంపాదిస్తున్నారని ఆగ్రహించారు. దేవాలయాలు సెక్యులర్ సంస్థలు కాదని.. అవి హిందూ ప్రార్థనా స్థలాలని ఆయన తేల్చి చెప్పారు. ఈ మేరకు దేవాలయాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు హిందువులకు మాత్రమే ఉండాలన్నారు. శ్రీశైలంలో అన్యమతస్తులు సగం జనాభా ఉన్నారన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ అవసరమని.. మేధావులు, రిటైర్డ్ న్యాయమూర్తులతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో దేవాలయాలపై దాడుల విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్డీఏ కూటమి హిందూ సంప్రదాయాల రక్షణకు కట్టుబడి ఉందని భాను ప్రకాశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# 2029 నుంచే మహిళా బిల్లు

## అమలుకు ప్రధాని మోడీ చర్యలు

## అడ్డుకున్న విపక్షాలను మహిళలు నిలదీయాలి

## కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**విజయవాడ,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను 2029 ఎన్నికల నుంచే అమలు చేసేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. 25 ఏళ్లుగా ఈ బిల్లును అడ్డుకున్న విపక్షాలు మరోసారి ఆటంకపరుస్తున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాల్లో 'నారీ శక్తి వందన్ అధినియం' ఒకటని అన్నారు. విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని ముందుకు తీసుకొచ్చామని చెప్పారు. మూడు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ ఉండాలని అంటూనే.. 2014కి ముందు ఉన్న ప్రభుత్వాలు దీనిని అమలు చేయకుండా సాకులు చెప్పాయని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలతో చర్చించి, అత్యధిక మెజారిటీతో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు పార్లమెంట్‌కు విచ్చేసి గ్యాలరీలో కూర్చుని ఎదురు చూశారని తెలిపారు. 84 ఓట్ల తేడాతో బిల్లును కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు, ఇతర ప్రతిపక్ష పార్టీలు కలిసి ఓడించాయని ఆరోపించారు. పెద్ద ఎత్తున మహిళా సాధికారత సాధించాలనే ఉద్దేశంతో బిల్లును ప్రవేశపెట్టామని.. బిల్లును వ్యతిరేకించిన పార్టీల వైఖరిని ఎండగట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 25 ఏళ్లుగా 33 శాతం పదవులను మహిళలకు కేటాయించిన పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కొన్ని పార్టీలు ప్రచారం చేసి బిల్లును తాత్కాలికంగా ఓడించాయని కేంద్ర మంత్రి విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రధాని మోదీ నాయకత్వం లో ఎన్డీయే ప్రభుత్వం ఈ బిల్లును ముందుకు తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. లోక్‌సభ స్థానాల పెంపుతో దక్షిణాది రాష్ట్రాల వాటా పెరుగుతుందని తెలిపారు. పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయాన్ని వెల్లడించినప్పటికీ ప్రతిపక్షాలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. మహిళల్లో రాజకీయ చైతన్యం రావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ నిర్ణయాల్లో మహిళలు భాగస్వామ్యం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని పార్టీలలో కుటుంబ సభ్యులకే ప్రాధాన్యం ఇస్తూ.. సాధారణ మహిళలకు అవకాశాలు ఇవ్వడంలేదని ఆరోపించారు. 2029 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు జరిగేలా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అందరం కలిసి నడుద్దామని భూపతిరాజు శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఇటీవల మహిళా బిల్లును అడ్డుకున్నాయని, కానీ.. మహిళా హక్కులను అవి కాలరాయలేవని శ్రీనివాసవర్మ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగు తుందంటూ విపక్షాలు ఇటీవల పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడాన్ని ఖండించారు.


# గ్రీన్ ఎనర్జీతోనే ఏపీకి భవిష్యత్తు

## మరో రంగారెడ్డి కానున్న అనకాపల్లి - పరిశ్రమల రాకతో మెండుగా ఉద్యోగావకాశాలు

## ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన పనిలేదు - రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు

**అనకాపల్లి,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

విశాఖకు ఎక్కువ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇక్కడ పరిశ్రమలతో ఈ ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు పెరిగాయని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వస్తున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో పర్యటించిన సీఎం.. రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రీన్ ఎనర్జీతోనే ఏపీకి భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తామని.. అన్ని బస్సులను ఏసీ బస్సులుగా మారుస్తామని చెప్పారు. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లా చేస్తామని అన్నారు. ఈ జిల్లాను అదృష్టం వరించిందని.. భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. దేశంలోనే అనకాపల్లి నంబర్‌వన్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. భారీ పెట్టుబడులతో అనకాపల్లి జిల్లా అదరగొడుతోందని, దేశంలోనే నంబర్ వన్ జిల్లాగా తయారవుతుందని తెలిపారు. రాంబిల్లిలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ నిర్మిస్తున్న క్లీన్ ఎనర్జీ ప్లాంట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇటీవలే రూ.1.36 లక్షల కోట్లతో ఆర్సెలర్ మిత్తల్ స్టీల్ కంపెనీకి శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. అత్యంత వెనుకబడిన తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా దేశంలో ధనిక జిల్లాగా మారింది. ఇప్పటికే విశాఖలో పూర్తిగా పరిశ్రమలు వచ్చాయి. ఇకపై ఏ పెట్టుబడులు వచ్చినా అనకాపల్లి జిల్లాకే వస్తాయి. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా చేసే బాధ్యత నాది. రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాంబిల్లిలోని సోలార్ ఇన్‌ఘాట్ వేఫర్ ఉత్పత్తితో విదేశాలపై ఆధారపడే పరిస్థితి పోతుంది. ప్రధాని మోదీ ఆత్మనిర్భర్ భారత్ కలల సాకారానికి ఇదే నిదర్శనం అన్నారు. ఇటీవలే ఆర్సెలార్ స్టీల్ కంపెనీ వచ్చిందన్నారు. ఉత్తరాంధ్రకు ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని.. ఇక ఉద్యోగాల కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం ఉండదని సీఎం అన్నారు. ఉద్యోగాల కోసం ఏపీకి రావాల్సిన పరిస్థితి తీసుకొస్తామని తెలిపారు. ఏడాదిలోగా ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు తీసుకొస్తామన్నారు. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు. వైసీపీ పాలనలో ఎక్కడ చూసినా అవినీతే జరిగిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. 2019-24 మధ్య ఏపీలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని వైసీపీ కుప్పకూల్చిందని మండిపడ్డారు. జగన్ పాలనలో విద్యుత్ ఛార్జీలు పెంచారని.. ఉచితంగా కరెంట్ వచ్చే సోలార్‌ను వినియోగించుకోలేదన్నారు. విద్యుత్ సంస్థలపై రూ.12 వేల కోట్ల భారం మోపారన్నారు. వైసీపీ హయాంలో పరిశ్రమలు వెనక్కి పోయాయని సీఎం అన్నారు. సొంత బాబాయ్‌నే చంపిన చిల్లర పార్టీ వైసీపీ అంటూ మండిపడ్డారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని చెప్పారని.. పోస్టుమార్టం తర్వాత గొడ్డలిపోటుగా తేలిందన్నారు. వాళ్లే నేరం చేసి.. ఆ పాపాన్ని తమపై మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మనం నేరస్తులతో రాజకీయం చేస్తున్నాం' అని సీఎం వ్యాఖ్యానించారు. 'ఏపీ పునర్‌నిర్మాణం చేస్తామని చెప్పాం.. చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజలు తమపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పామన్నారు. తక్కువ ఖర్చుతో కరెంట్ ఉత్పత్తి జరగాలని.. సోలార్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతులే కరెంట్ ఉత్పత్తి చేసుకునే పరిస్థితి రావాలని చెప్పుకొచ్చారు. రెండుమూడేళ్లలో 40 లక్షల ఇళ్లకు రూఫ్‌టాప్ కరెంట్ అందిస్తామని అన్నారు. భవిష్యత్తులో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏపీకి ఇప్పటికే రూ.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయని.. 22 నెలల్లో 800కి పైగా ప్రాజెక్టులు వచ్చాయని సీఎం తెలిపారు. రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు ఉచితంగా ఇస్తామని తెలిపారు. 'ప్రతి ఇంటిపై సోలార్ అమర్చుకోండి.. రాయితీ ఇస్తాం' అని ప్రకటించారు. 23 లక్షల మంది రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్, 22 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. రూ.4 వేల కోట్లకుపైగా ట్రూడౌన్ ఛార్జీల భారం తగ్గించామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 2000లోనే విద్యుత్ రంగ సంస్కరణలు మొదలుపెట్టాం. 2019-24 మధ్య కాలంలో విద్యుత్ రంగం కుప్పకూలింది. ఉచిత సోలార్ కరెంటు వాడకుండా రూ.9వేల కోట్లు చెల్లించారు. విద్యుత్ సంస్థలపై రూ.1.12 లక్షల కోట్లు భారం మోపారు. విద్యుత్ ఛార్జీలు తొమ్మిదిసార్లు పెంచి ప్రజలపై రూ.32వేల కోట్ల భారం మోపారు. కేంద్రం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా సాగుతుంటే.. ఏపీ 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళ్తోంది. గ్రీన్ ఎనర్జీ వల్ల రూ.10 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయి. 22 నెలల వ్యవధిలో 117 ప్రాజెక్టులు క్లియర్ చేశాం. రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మొత్తం 4.76 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. ఇప్పటికే 160 గిగావాట్లలో 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ తయారీకి అనుమతులు మంజూరు చేశాం. గ్రీన్ ఎనర్జీలో ఎన్టీపీసీ రూ.1.85 లక్షల కోట్లు ఖర్చు పెట్టబోతోంది. వచ్చే ఏడాది ఈ పనులు కూడా ప్రారంభమవుతాయి. త్వరలో 1,050 ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొస్తున్నాం. వెయ్యికిపైగా ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశాం. త్వరలో మరో 444 ఎలక్ట్రిక్ బస్సులు వస్తాయి. మూడేళ్లలో 5 వేలకుపైగా ఛార్జింగ్ స్టేషన్లు వస్తాయి. రాబోయే రోజుల్లో ఆర్టీసీ బస్సులన్నీ ఎలక్ట్రిక్‌వే వస్తాయని చంద్రబాబు అన్నారు.




# మనోహర్‌కు పవన్ కళ్యాణ్ ఫోన్- తండ్రి మరణంపై పరామర్శ

**అమరావతి,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణంపై తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేశారు. నాదెండ్ల భాస్కరరావు కుమారుడు నాదెండ్ల మనోహర్ ప్రస్తుతం ఏపీ కేబినెట్‌లో పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్నారు. నాదెండ్ల మనోహర్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోన్లో పరామర్శించారు. శస్త్రచికిత్స జరగటంతో బయటకురాలేని పరిస్థితిలో నాదెండ్ల భాస్కర రావు అంత్యక్రియల్లో పాల్గొనలేకపోతున్నానని మంత్రి నాదెండ్ల మనోహర్‌కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ విషాదం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భాస్కరరావు మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. 1935 జూన్ 23న గుంటూరులో నాదెండ్ల భాస్కరరావు జన్మించారు. ఆయన వృత్తిరీత్యా లాయర్ కాగా.. కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆయన 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా పోటీచేసి విజయం సాధించారు. అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. నాదెండ్ల భాస్కరరావు కాంగ్రెస్ పార్టీని వీడి 1982లో ఎన్టీఆర్ వెంట నడిచారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. ప్రస్తుతం నాదెండ్ల భాస్కరరావు రాజకీయ వారసుడిగా కుమారుడు మంత్రి నాదెండ్ల మనోహర్ కొనసాగుతున్నారు.

# రెండోరోజూ కొనసాగిన ఆర్టీసీ సమ్మె

## ఎక్కడిక్కడే నిలిచిపోయిన బస్సులు

## బలవంతంగా నడడిపేందుకు యత్నలు

## పలుచోట్ల కార్మికులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె గురువారం కూడా కొనసాగింది. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు నానా యాతన పడుతున్నారు. తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. పోలీసుల పహారాలో బస్సుకు ఒక కానిస్టేబుల్‌ను పెట్టి బలవంతంగా బస్సులను నడుపాలని చూస్తున్నది. అయినప్పటికీ ఆర్టీసీ కార్మికులు తెల్లవారుజాము నుంచే బస్సుల వద్దకు చేరి ఒక్క బస్సును కూడా కదలనీయలేదు. పోలీసులు బలవంతంగా ఆర్టీసీ కార్మికులను అరెస్ట్ చేసినా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలను ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు అధిక ధరలు చెల్లించ ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. మెదక్ ఆర్టీసీ డిపో నుంచి ఈరోజు తెల్లవారుజామున బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నం చేయగా కార్మికులు అడ్డుకోవడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. గురువారం తెల్లవారుజామున ఆర్టీసీ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య బస్సులు నడిపేందుకు డిపో నుంచి బస్టాండ్ వరకు బస్సులు తీసుకురాగా కార్మికులు సమాచారం తెలుసుకొని భారీ సంఖ్యలో చేరుకొని అడ్డుకున్నారు. ఆర్టీసీ బస్సులను అడ్డుకోవడంతో పోలీసులు కార్మికులను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9డిపోల్లో 600 వందల బస్సులు నిలిచి పోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సమ్మె కొనసాగుతున్నది. కామరెడ్డి జిల్లాలో ఆర్టీసీ కార్మికుల టెంట్‌ను పోలీసులు తొలగించడంతో వివాదం చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా రెండో రోజు బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్ డిపోల ఎదుట ఆర్టీసీ కార్మికులు డిపోల ఎదుట ధర్నా చేపట్టారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో బస్సులు నడుపాలని చూడగా ఆర్టీసీ కార్మికులు అడ్డుకున్నారు. మహబూబా బాద్ జిల్లాలో ఆర్టీసీ కార్మికులపై పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారు. రెండో రోజు సమ్మె కొనసాగు తుండగా తొర్రూరు డిపో వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. విధులకు రాని 21 మంది కార్మికులపై కేసు నమోదు చేశారు. సమ్మెలో పాల్గొనేందుకు డిపో వద్దకు వస్తున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయడంపై ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ సాధనలో ఆర్టీసి కార్మికులే కీలకం

## అవసరమైతే ప్రభుత్వాన్ని కూల్చే శక్తి వారికుంది

## రాణీగంజ్ డిపోముందు సంఘీభావం పలికిన తలసాని

**హైదరాబాద్,ఏప్రిల్ 23 (నేషనలిస్ట్ వాయిస్):**

ఆర్టీసీ సమ్మెలో భాగంగా రాణిగంజ్ డిపో ముందు కార్మికులతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధర్నాకు దిగారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు కేసీఆర్ సకల జనులను ఏకం చేశారని.. అందులో ఆర్టీసీ కార్మికులు ప్రధాన పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ సాధనలో ఆర్టీసీ కార్మికుల కృషి మర్చిపోలేనిదని.. ఆ విషయం ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రభుత్వాన్ని కూల్చే శక్తి ఆర్టీసీ కార్మికులకు ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవాలని ఆనాడు కేసీఆర్ కేబినెట్ నిర్ణయం తీసుకుందని.. కానీ ప్రభుత్వం మారిందని తెలిపారు. ఆర్టీసీకి ఎంతో ప్రాముఖ్యం ఉందని తలసాని చెప్పుకొచ్చారు. రెండు రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే.. ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు వెనకుండి సమ్మె చేయిస్తున్నారని ఓ మంత్రి అంటున్నారని.. అసలు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తీరిస్తే సమ్మె ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. సమ్మె చేసే ఉద్యోగులను ఆర్టీసీ ఎండీ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. అందరం కలిసి సెక్రటేరియట్ ముట్టడికి వెళ్దామని.. ప్రభుత్వం మెడలు వంచి హామీలను సాధిద్దామని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. పీఆర్సీ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి గుర్తుచేశారు. ఎలక్ట్రికల్ బస్సులకు ప్రైవేట్ డ్రైవర్లను పెట్టి నడిపిస్తున్నారని.. ఆర్టీసీ బస్సు నడిపిన డ్రైవర్లకు ఎలక్ట్రికల్ బస్సు నడపడం రాదా అని నిలదీశారు. 'మీరు ధైర్యంగా పోరాటం చేయండి. మీ వెనుక కేసీఆర్ ఉన్నారు. మీ వెనుక మా పార్టీ మొత్తం ఉంది' అంటూ ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కేబినెట్ సమావేశం అయిన వెంటనే ఆర్టీసీ జేఏసీని ప్రభుత్వం చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. హామీల విషయంలో పూర్తి స్పష్టత ఇవ్వాలన్నారు. తూతూ మంత్రంగా ఒప్పుకోవద్దని జేఏసీ సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. 29 డిమాండ్లు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని అంటున్నారని.. మరి ఆ 29 డిమాండ్లు ఏంటో మీడియా సాక్షిగా విడుదల చేయాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.



# అద్దె బస్సులను నడిపేందుకు యత్నం

## సమ్మెను విచ్ఛిన్నం చేయవద్దని వేడుకున్న కార్మికుడు

**జనగామ,ఏప్రిల్ 23 (నేషనలిస్ట్ వాయిస్):**

రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతున్నది. పోలీసుల పహారా మధ్య బలవంతంగా అద్దె బస్సులను నడిపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా ఆర్టీసీ కార్మికులు ఎక్కడి కక్కడ అడ్డుకుంటున్నారు. తాజాగా జనగామ జిల్లాలో నిరసనకు దిగిన ఆర్టీసీ కార్మికులను అడ్డుకోవద్దంటు ఓ ఆర్టీసీ కార్మికుడు పోలీసుల కాళ్లు పట్టుకుని వేడుకున్న సంఘటన ప్రతి ఒక్కరిని కదలించింది. జనగామ ఆర్టీసీ డిపో ఎదుట సీఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నడుమ జనగామ డిపో నుండి వివిధ ప్రాంతాలకు బస్ కు ఒక కానిస్టేబుల్‌ను పెట్టి పంపిస్తున్నారు. ఈ క్రమంలో న్యాయమైన తమ డిమాండ్ల కోసం రోడ్డెక్కిన తమను అడ్డుకోవద్దంటూ పోలీసుల కాళ్లు మొక్కి వేడుకున్నాడు. కాగా, డిమాండ్స్ నెరవేర్చే వరకు సమ్మె ఆపేదే లేదని ఆర్టీసీ కార్మికులు స్పష్టం చేస్తున్నారు.

# ఆర్టీసీ సమ్మెపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి

## ఇచ్చిన హామీ మేరకు నడుచుకోవాలి

## మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి డిమాండ్

**నిజామాబాద్,ఏప్రిల్ 23 (నేషనలిస్ట్ వాయిస్):**




ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించకపోతే తెలంగాణలో 'మరో సకల జనుల సమ్మె' తప్పదని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కమిటీలతో ఇంకా ఎంతకాలం తమను మభ్యపెడుతూ, కాలయాపన చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర సాధనలో అగ్రభాగా ఉన్న ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేట్‌పరం చేయడానికి ఈ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఒక్కసారి ఆర్టీసీ ప్రైవేట్‌పరమైతే ప్రజలకు భారం తప్పదని హెచ్చరించారు. ఇది ఒక ఆర్టీసీ కార్మికుల సమస్య కాదని, యావత్తు తెలంగాణ ప్రజల సమస్య అని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల విలీనంపై సర్కార్ వైఖరేమిటో చెప్పాలని ప్రశ్నించారు. అధికారుల కమిటీ ఎలాంటి సమస్యలకూ పరిష్కారం చూపలేదని తెలిపారు. తమను పిలిచిన చర్చల్లో ఒక్క మంత్రి లేరని, అందుకే ఐఏఎస్ అధికారుల కమిటీ చేతులెత్తేసిందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు రాష్ట్రవ్యాప్తంగా సకల జనుల మద్దతు ఉన్నదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేయకుండా చేతల్లో తమ పనితనం చూపించాలని డిమాండ్ చేశారు. నాడు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలపై ఇప్పుడు వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.

# పెళ్లి చేసుకున్న ప్రేమ జంటపై దాడి

## ఇష్టం లేని పెళ్లి అంటూ తల్లిదండ్రుల ఆగ్రహం

**ఏలూరు,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ద్వారకాతిరుమల మండలం ఐఎస్ రాఘవాపురంలో ప్రేమ వివాహం చేసుకున్న జంటపై తల్లిదండ్రులు దాడికి పాల్పడటం తీవ్ర ఉద్రిక్తతకు దారి చేసింది. తమకు ఇష్టం లేకుండా పెళ్లి చేసుకున్న జంటపై దాడి చేసిన తల్లిదండ్రులు.. యువతిని బలవంతంగా తీసుకెళ్లారు. స్థానికంగా నివసిస్తున్న సంజిత్.. కామవరపుకోట మండలం వెంకటాపురానికి చెందిన పద్మ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరి వివాహానికి పద్మ తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో గత నెల 20న ఏలూరులోని అంబేద్కర్ నవ సమాజ్ సొసైటీలో ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం తమకు ప్రాణహాని ఉందని ఈ జంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. గత రాత్రి సంజిత్ ఇంటి వద్దకు వచ్చిన పద్మ తల్లిదండ్రులు, వారి బంధువులు ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా జంటపై దాడి చేశారు. ఆపై పద్మను బలవంతంగా తీసుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ద్వారకాతిరుమల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరుపున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. రేపు(శుక్రవారం) ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

# కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని చేశారు

## కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టు తీర్పుతో దెబ్బ

## మాజీ ఎమ్మెల్యే బీగాల గణెశిశ్ వెల్లడి

**నిజామాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించడం ద్వారా న్యాయం గెలిచిందని మాజీ ఎమ్మెల్యే గణెశిష్ బిగాల అన్నారు. కమిషన్ విచారణలో ప్రాథమిక నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన ప్రాముఖ్యత లేదని తేలిందన్నారు. ముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించడం అత్యంత కీలకమని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుపై రాజకీయంగా ఒత్తిడి తేవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కమిషన్‌లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడిందని విమర్శించారు. న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడగా చివరకు నిజం గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కక్షపూరితంగా వ్యవహరించాయని మండిపడ్డారు. ప్రాజెక్టు మరమ్మతులను సకాలంలో చేపట్టకుండా దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం చేశారని, చివరకు గత్యంతరం లేక ఇప్పుడు పనులు చేపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనే విశ్వాసానికి ఈ హైకోర్టు తీర్పు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మాజీ మేయర్ దండు నీతుకిరణ్ శేఖర్, పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ ఔజఆం చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్, నవీద్ ఇక్బాల్, గాండ్ల లింగం, మతీన్ తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం ఐస్‌క్రీమ్ అమ్మితే 5వేలు జరిమాన

## హంగర్గ గ్రామ కూడలిలో ఫ్లెక్సీ ఏర్పాటు

**నిజామాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

తమ గ్రామంలో నాసిరకం ఐస్‌క్రీమ్ అమ్మితే జరిమానా విధిస్తామని గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ హెచ్చరించారు. ఈమేరకు నిజామాబాద్ జిల్లా పోతంగల్ హంగర్గ గ్రామానికి వెళ్లే ప్రధాన కూడలి వద్ద ప్లెక్సీ ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ బయటి నుంచి వచ్చే తోపుడు బండ్లలో నాణ్యత లేని, రంగు,రసాయనాలు కలిపిన ఐస్‌క్రీమ్‌లు అమ్ముతున్నారని వీటి వల్ల పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.5 వేల జరిమానా విధిస్తామని అన్నారు. దీంతో పాటు నాసిరకం చిప్స్ ప్యాకెట్ అమ్మవద్దని, జంక్‌ఫుడ్స్ నిషిద్ధమని తెలిపారు .అనంతరం శివాజీ చౌక్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపి, గ్రామ కార్యదర్శి గంగారాం, భజరంగ్, గోవింద్, ఉమ్మార్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ సమ్మెలో ఉద్రిక్తత

## పెట్రోల్ పోసుకుని డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

**వరంగల్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఆర్టీసీ డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసనగా వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడడం తీవ్ర సంచలనం కలిగించింది. రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో దిగిన ఆర్టీసీ కార్మికులు రెండోరోజు అన్ని ఆర్టీసీ డిపోల ఎదుట మహాధర్నాకు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా గురువారం నర్సంపేట డిపో ఎదుట ధర్నాలో పాల్గొన్న డ్రైవర్ కోలా రమేశ్‌గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. సహచర కార్మికులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేసి తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

# ప్రభుత్వ దుర్మార్గ విధానాలతో రోడ్డుక్కుతున్న జనం

## ఆర్టీసీ సమస్యలు పరిష్కరించకుండా నిర్వీర్యం చేసే కుట్ర

## బిఆర్ఎస్ నేత జి .దేవీప్రసాద్ విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

రాష్ట్రప్రభుత్వ దుర్మార్గ విధానాల ఫలితంగా అన్ని వర్గాలు రోడ్ల పైకి వస్తున్నాయని బిఆర్ఎస్ నేత జి .దేవీప్రసాద్ పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆర్టీసీ కార్మికులు నుంచి సమ్మె ప్రారంభిస్తే వాటిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందని గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆరోపించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని కేసీఆర్ హయంలో ఆగస్టు 2023 లో గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని, నాడు ఎన్నికల కోడ్ రావడంతో నిర్ణయం అపాయింటెడ్ డే రాలేదని తెలిపారు. మొత్తం 32 డిమాండ్ల పై ఆర్టీసీ కార్మికులు సమ్మె నోటిస్ ఇస్తే ఆర్టీసీ యాజమాన్యం చర్చలకు పిలువలేదని ఆరోపించారు. ఆర్టీసీ బస్సులకు నైపుణ్యం లేని డ్రైవర్లను తాత్కాలికంగా నియమించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిన్న తాత్కాలిక డ్రైవర్ నిర్వాహకంతో 38 మంది ప్రయాణికులు గాయ పడ్డారని వివరించారు. తాండూరు లో పోలీసులు జారీ చేసిన హెచ్చరిక దుర్మార్గంగా ఉందని , సీఎం జిల్లాలో పోలీసులు ఎమె÷-జర్గ÷న్సీ రోజులను గుర్తుకు తెస్తున్నారని వెల్లడించారు. సమ్మె పై బీజేపీ గోడ మీద పిల్లి వాటాన్ని ప్రదర్శిస్తోందని దుయ్యబట్టారు. ఆర్టీసీ సమ్మె వెనక హరీష్ రావు ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు ఆర్టీసీ కార్మికులకే కాదు. సమస్యల్లో ఉన్న వారి ఎవరికైనా మద్దతు ఇస్తారని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ అమలు చేసింది కేసీఆర్ మాత్రమేనని వెల్లడించారు. కాళేశ్వరం ఘోష్ కమిషన్ నివేదిక పై హై కోర్టు తీర్పు తో ప్రభుత్వానికి కను విప్పు కావాలని సూచించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ నేపథ్యంలో ఇరిగేషన్ ఇంజినీర్ల పై క్రమశిక్షణ చర్యలకు ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ భవిష్యత్ కెసిఆర్‌కే సాధ్యం

## మీడియా సమావేశంలో జీవన్ రెడ్డి

**రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

కుట్రలు, కుతంత్రాలతో పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తెలంగాణ భవిష్యత్‌ను కాపాడటమే కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన జగిత్యాల సభ తెలంగాణ సమాజానికి దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పోవాలే కేసీఆర్ రావాలేనని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు యావత్ తెలంగాణ ప్రజలకు జీవధార అని వెల్లడించారు. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు అని వివరించారు. కేసీఆర్, హరీష్‌రావు, అధికారులను కేసులో ఇరికించాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని అన్నారు. ప్రతి రోజు రేవంత్ రెడ్డికి కలలో కేసీఆర్ కనపడుతున్నాడని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంధన భద్రతపై భారత్ దృష్టి

## గ్రీన్ ఉనర్జీ ఉత్పత్తిపై ప్రణాళికలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఇంధన భద్రతకు భారత్ పెద్ద పీట వేస్తోంది. సబ్సిడీలు ఇచ్చి దేశీయంగా డిమాండ్‌ను పెంచడంపై దృష్టి పెట్టింది. భవిష్యత్ ఇంధనంగా రూపొందనున్న హరిత హైడ్రోజన్ రంగంపై పట్టు సాధించేందుకు చైనా, భారత్‌లు చాలా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. పెద్ద ఎత్తున గ్రీన్ హైడ్రోజన్ అంటే పునర్వినియోగ ఇంధనాన్ని ఉపయోగించడం ద్వారా నీటి ఎలక్ట్రాలసిస్ ద్వారా ఉత్పత్తయ్యే హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని నిర్మించుకునేందుకు ఇరు దేశాలు పెద్ద మొత్తంలో నిధులను ఖర్చు చేస్తున్నాయి. అయితే పారిశ్రామిక ఆధిపత్యాన్ని నిలుపుకోవడంపై చైనా దృష్టి కేంద్రీకరించగా, పశ్చిమ దేశాల్లో ఈ రంగంలో కొంత స్తబ్దత నెలకొన్న నేపథ్యంలో ఇరు దేశాలు ఈ రంగంలో తమ మార్కెట్‌ను పెంచుకోవడానికి చూస్తున్నాయి. ఇందుకు అవసరమైన రాజకీయ సంకల్పం, ఆర్థిక తోడ్పాటు సమకూర్చుకుంటున్నాయి. వాతావరణ కాలుష్యానికి ఇతోధికంగా దోహదపడుతున్న బొగ్గుకు దూరంగా వెళ్లాలని చైనా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం 200కోట్ల డాలర్ల ప్రాజెక్టులో భాగమైంది. భారత్ దాదాపుగా 210కోట్ల డాలర్ల విలువ చేసే సబ్సిడీల తోడ్పాటుతో 2030కల్లా ఏటా 50లక్షల మెట్రిక్ టన్నుల హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ప్రస్తుత గ్లోబల్ మార్కెట్‌కు ఐదు రెట్లు ఎక్కువగా వుంది. అప్పటికి చైనా ఉత్పత్తికి దాదాపుగా రెట్టింపని అంచనా వేస్తున్నారు. హించిన దానికన్నా మరింత అధికంగా వ్యయ పరిమితులు నెలకొంటూ వుండడంతో ఈ దశాబ్దం ప్రారంభంలో పెట్టుకున్న గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యాలకు దూరంగా పశ్చిమ దేశాలు వెనక్కి మళు ్ళతున్నాయి. అదే సమయంలో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన చైనా, భారత్‌లు పెద్ద ఎత్తున ఉత్పత్తికి నడుం బిగించాయి. ఈ రంగంలో రెండు దేశాల లక్ష్యాలు వేర్వేరైనా ఇరు దేశాలకు ఉమ్మడిగా వున్నది రాజకీయ సంకల్పం, అధికారం. పెద్ద ఎత్తున తయారుచేయడం ద్వారా వ్యయం తగ్గేలా, డిమాండ్ పెరిగేలా మార్కెట్‌ను ఉనికిలోకి తీసుకురావడంపై దృష్టి పెట్టాయి. గ్ర÷నైరీలు, ఎరువుల ప్లాంట్లు, ఉక్కు తయారీ సంస్థల నుండి హామీలకు సబ్సిడీలను ముడిపెడుతూ ప్రైవేటు పెట్టుబడులను భారత్ రాబడుతోంది. ఇక్కడ ఇంధన భద్రత వుండాలనే భారత్ లక్ష్యం చాలా స్పష్టంగా వుంది. భారత్‌లో హైడ్రోజన్‌ను ప్రధానంగా దిగుమతి చేసుకున్న ఖనిజవాయువు నుండి తయారుచేస్తారు. అయితే పశ్చిమాసియాలో తాజా పరిణామాలతో నేచురల్ గ్యాస్ సరఫరా ఇబ్బందుల్లో పడింది. మరోవైపు చైనా ప్రభుత్వ రంగంలోని దిగ్గజాలను లేదా ప్రైవేటు సంస్థలను రంగంలోకి దింపడం ద్వారా పెద్ద ఎత్తున పారిశ్రామిక ప్రాజెక్టులకు సిద్ధమవుతోంది. పరిశుద్ధమైన ఇంధనం దిశగా మళ్ళాలని యావత్ పారిశ్రామిక రంగం అడుగులు వేసే తరుణంలో హైడ్రోజన్ ఉత్పత్తిలో తన ఆధిపత్యాన్ని పరిరక్షించుకోవాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది.

# తమిళనాట పోటెత్తిన ఓటరు

- దాదాపు 83శాతం పోలింగ్ నమోదు
- ఓటింగ్ ప్రక్రియ ముగిసాక పెరగవచ్చని అంచనా
- సీఎం అభ్యర్థుల నియోజకవర్గాల్లో 80శాతం దాటిన పోలింగ్

**చెన్నై,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

తమిళనాడు ఓటర్లు చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారు.. తమిళనాడులో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు 82.24 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియగా.. క్యూలైన్లలో నిల్చున్న వారికి మాత్రమే ఓటు వేయడానికి అనుమతి ఉంటుందని ఈసీ స్పష్టం చేసింది. రాష్ట్ర చరిత్రలోనే ఇదే అత్యధిక పోలింగ్ శాతంగా నిలిచింది. తమిళనాడులో మొత్తం 4,71,60,321 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో రాష్ట్ర చరిత్రలో అత్యధిక పోలింగ్ 2011 ఎన్నికల్లో 78 శాతంగా నమోదైంది. 2021 ఎన్నికల్లో 73.63 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. అయితే, ఈసారి ఆ రికార్డులన్నింటినీ అధిగమిస్తూ ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ పోటీ చేస్తున్న కొలత్తూరు నియోజకవర్గంలో 83.58 శాతం పోలింగ్ నమోదైంది. మాజీ సీఎం పళనిస్వామి పోటీ చేస్తున్న ఎడప్పాడి నియోజకవర్గంలో 89.09 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. నటుడు విజయ్ పోటీ చేస్తున్న పెరంబూర్‌లో 86.72 శాతం పోలింగ్ నమోదైంది. తిరుచిరాపల్లి ఈస్ట్‌లో 79.32 శాతం పోలింగ్ నమోదైంది. ఎండలను సైత లెక్కచేయకుండా ఓటర్లు ఓటేసేందుకు క్యూ కట్టారు. ఇక, కొంగునాడు ప్రాంత జిల్లాల్లో కూడా రికార్డు స్థాయిలో ఓటింగ్ జరిగింది. కోయంబత్తూరు, తిరుప్పూర్, ఈరోడ్, సేలం, నమక్కల్, కరూర్, నీలగిరి, ధర్మపురి, కృష్ణగిరి జిల్లాల్లో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఈసారి తమిళనాడు ఓటర్లు ప్రజాస్వామ్యంపై తమ నిబద్ధతను చాటారు. భారీ ఎత్తున పోలింగ్ జరగడంతో రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది. అధిక ఓటింగ్ శాతం ఫలితాలపై ఎలా ప్రభావం చూపుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఎన్నికల బరిలోకి తొలిసారిగా దిగిన విజయ్ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందో చూడాలి. తమిళనాడులో అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేతో పాటు విజయ్ టీవీకే పార్టీల మధ్య త్రిముఖ పోరు నెలకొంది. ఎండల్ని లెక్క చేయకుండా తమిళ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### అదుపుతప్పి ముందున్న వాహనాలను ఢీకొన్న ట్రక్కు

### వాహనాలు ఢీకొనడంతో మంటలు చెలరేగి 11మంది సజీవ దహనం

**లక్నో,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఉత్తర్‌ప్రదేశ్ లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక ట్రక్కు అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లసోడా ప్రాంతం వైపు వెళుతున్న ఓ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అది అదుపుతప్పి ముందువెళుతున్న కారును, కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో కంటైనర్ దానిముందు ప్రయాణికులతో వెళుతున్న ఓ బొలేరును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో బొలేరోలోని 11 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకొని సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చి.. డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని, ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తును కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

# ఓటు వేయడం బాధ్యతగా గుర్తించండి

## తమిళనాడు, బెంగాల్ ఓటర్లకు మోడీ పిలుపు

**న్యూఢిల్లీ,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో పోలింగ్ సందర్భంగా.. ఓటర్లు తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ముఖ్యంగా తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ దృష్ట్యా, ఓటర్లు ఉత్సాహంగా తరలిరావాలని ఆయన కోరారు. ఓటు వేయడాన్ని కేవలం ఒక బాధ్యతగా మాత్రమే కాకుండా, దేశం పట్ల ఒక పవిత్ర కర్తవ్యంగా భావించాలని ప్రధాని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, కాబట్టి ఏ ఒక్కరూ ఓటింగ్‌కు దూరం కాకూడదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో యువత, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మోదీ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. మొదటిసారి ఓటు వేస్తున్న యువత నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. మహిళలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. గత రికార్డులను తిరగరాస్తూ, ఈసారి పోలింగ్ శాతం గణనీయంగా పెరగాలని ప్రధాని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య పండుగలో పౌరులందరూ చురుగ్గా పాల్గొని.. పారదర్శకమైన, పటిష్టమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో తమ వంతు సహకారం అందించాలని 'ఎక్స్' వేదికగా ఆయన సందేశాన్ని పంచుకున్నారు.

# హైదరాబాద్‌లో ఒక్కసారిగా మారిన వాతావరణ

## మేఘావృతమై ఉరుములతో చిరుజల్లులు

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

హైదరాబాద్ మహానగరంలో గురువారం మధ్యాహ్నం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మధ్యాహ్నం రెండు గంటల వరకు తీవ్రమైన ఎండలు దంచి కొట్టగా.. ఆ తర్వాత ఉన్నట్టుండి వాతావరణం మేఘావృతం అయ్యింది. ఆకాశం మేఘావృతమై ఉరుములతో పలుచోట్ల చిరుజల్లుల కురిసాయి. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. హైదరాబాద్, కామారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. నగరంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, ఉరుములతో కూడిన వర్షాలు కురవొచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో ద్రోణి, క్యూములోనింబస్ మేఘాల ప్రభావం నెలకొందని వాతావరణశాఖ వెల్లడించింది. శుక్రవారం నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. అదేవిధంగా రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నది.

# నగరంలో పెద్ద ఎత్తు కల్తీ టీపొడి విక్రయం

## దాడి చేసి ముఠాను పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

హైదరాబాద్ నగరంలో టీ ప్రియుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కాసులు కురిపించుకుంటున్న ఒక ముఠాను పోలీసులు ఆట కట్టించారు. నకిలీ టీ అమ్మతతున్న ముటాను పట్టుకున్నారు. రహస్య సమాచారం మేరకు జరిపిన మెరుపు దాడుల్లో సుమారు 4 టన్నుల కల్తీ టీ పౌడర్, దానికి సంబంధించిన రసాయనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సాధారణంగా హోటళ్లు, టీ స్టాళ్లలో వాడి పారేసిన టీ పొడిని సేకరించి, దానికి హానికరమైన రంగులు, కృత్రిమ వాసనలు కలిపి తిరిగి ప్యాక్ చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కల్తీ పొడిని చూడగానే అసలైన టీ పొడిలాగే కనిపించేలా రసాయనాలు వాడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ దందాపై గత కొన్ని రోజులుగా నిఘా పెట్టిన పోలీసులు, అత్యంత గోప్యంగా ఆపరేషన్ నిర్వహించి కల్తీ కేంద్రాలపై దాడి చేశారు. ఈ కేసులో మొత్తం 10 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కల్తీ టీ పొడిని తయారు చేసేవారితో పాటు, తక్కువ ధరకు వస్తుందని తెలిసి కూడా దీన్ని కొనుగోలు చేస్తున్న కొంతమంది టీ షాప్ ఓనర్లు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ కల్తీ టీ పొడిలో కలిపే రంగులు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయని ఆహార భద్రతా నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

## తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం

## ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవుల సందడి మొదలైంది. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం 23తో ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి విరామం ప్రారంభం కానుంది. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం, ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు కొనసాగుతాయి. దాదాపు 50 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత, జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు నిర్వహించేవారు, కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం చివరి రోజైన గురువారంతో తరగతులు ముగియనుండటంతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు , కేజీబీవీలలో 'తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశం' నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేయడమే కాకుండా.. వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. వరుస పరీక్షల ఒత్తిడి తర్వాత విద్యార్థులకు ఈ 50 రోజుల సెలవులు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే ఎండలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలు బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మొత్తానికి సందడి, కేరింతల మధ్య పిల్లల వేసవి విడిది రేపటి నుంచే ప్రారంభం కాబోతోంది. అయితే ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లాలనుకున్న వారికి తీవ్రనిరాశ ఎదురయ్యింది. సమ్మెతో ఊళ్లకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. సమ్మె ముగిస్తేనే ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

# ఏటిఎంలో గుర్తు తెలియని శవం

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

నగరంలోని మాసబ్‌ట్యాంకు ప్రాంతం ఏటీఎంలో వ్యక్తి మృతదేహం కలకలం సృష్టించింది. విజయనగర్ కాలనీలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఏటీఎంలో వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న మెహదీపట్నం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదవశాత్తు మరణం సంభవించిందా? ఎవరైనా హత్య చేశారా? అనే కోణంలో ఆరా తీస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్నారు.

# బెంగాల్లోనూ పోటెత్తిన జనం

### ఓటేసేందుకు భారీగా తరలివచ్చిన ఓటర్లు

### దాదాపు 90శాతం వరకు పోలింగ్ నమోదు

### చెదురు ముదరు ఘటనలు మినహా ప్రశాంతం

**కోల్‌కతా,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

పశ్చిమ బెంగాల్‌లో తొలి విడత పోలింగ్ భారీ రికార్డుల్ని క్రియేట్ చేస్తోంది. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఓటర్లు పోలింగ్ సెంటర్ల ముందు బారులు తీరారు. సాయంత్రం 5 గంటల వరకు బెంగాల్‌లో 90 శాతం మేర ఓటింగ్ నమోదైంది. చాలా మంది ఇంకా క్యూ లైన్లలో నిలిచి ఉండటంతో ఈ పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. తొలి విడతలో భాగంగా బెంగాల్‌లో 152 స్థానాలకు గురువారం ఓటింగ్ జరిగింది. బెంగాల్‌లో మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు 294 కాగా, రెండోదైన చివరి విడత పోలింగ్ 142 స్థానాలకు ఏప్రిల్ 29న జరుగనుంది. పోలింగ్ సరళిని చూస్తే అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ), ప్రతిపక్ష బీజేపీకి మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. బెంగాల్ మొదటి విడత ఎన్నికల్లో 1478 మంది అభ్యర్థులు పోటీ చేశారు. బెంగాల్ ఎన్నికల్లో మరోవైపు హింస చెలరేగింది. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలు ఏయూజేపీ పార్టీ చీఫ్ హుమాయున్ కబీర్‌పై దాడులు చేశారు. సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కుమార్‌గంజ్‌లో బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్‌పై టీఎంసీ గుండాలు దాడికి పాల్పడ్డారు. మరోవైపు, ఈ ఓటింగ్ చూస్తే ఎస్ఐఆర్ పక్రియ, ఓట్ల తొలగింపుపై ప్రజల కోపాన్ని సూచిస్తోందని ఇది టీఎంసీకి అనుకూలమే అని సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, మే 4 టీఎంసీకి గుడ్ బై అంటూ బీజేపీ చెబుతోంది. గంటగంటకు పోలింగ్ పెరుగుతుండటంతో అధికార వ్యతిరేక ఓటింగ్ నమోదవుతున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

# కాళేశ్వరంపై సుప్రీం కోర్టులో అప్పీల్

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

# కాళేశ్వరం పేరుతో తెలంగాణ సొమ్ము నాశనం

### హైకోర్టు తీర్పుపై ఎందుకు సంబరాలు చేస్తున్నారు

### త్వరలోనే సంరాల రాంబాబులను లోపలేయడం ఖాయం

### మీడియా సమావేశంలో ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. త్వరలోనే సంబరాల రాంబాబులను లోపలేస్తామని హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, హరీశ్.. ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నాయకులు అబద్దాలు చెబుతున్నారన్నారు. కాళేశ్వరం కేసులో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని ఎంపీ తెలిపారు. కాళేశ్వరంలో దోపిడీ చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. తన సొంత బ్రాండ్ కోసమే కేసీఆర్ కాళేశ్వరం కట్టారని.. తెలంగాణ సొమ్మును నాశనం చేశారని ఆరోపించారు. బ్రాండ్ కోసమే కేసీఆర్ తట్టెడు అబద్దాలు, పిట్ట కథలు చెప్పారని మండిపడ్డారు. రెండు సంవత్సరాలకే కాళేశ్వరం ఎందుకు కుంగిపోయిందని ఎంపీ ప్రశ్నించారు. '24 గంటల్లో సినిమా చూపిస్తామన్న బీజేపీ ఎక్కడికి పోయిందన్నారు. సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతోందన్నారు. బీజేపీ నాయకులు వెంటనే సీబీఐతో విచారణ చేయించండని డిమాండ్ చేశారు. మానిపోయిన గాయానికి మళ్లీ మందు పెట్టేందుకు కేసీఆర్ బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు. సెంటిమెంట్ డైలాగులతో ప్రజలను మళ్లీ మోసం చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో మేడిగడ్డ గుండెకాయ అన్నారని.. మేడిగడ్డ కుంగిపోయాక కాళేశ్వరం కూలిపోయినట్టే కదా అని ఎంపీ అడిగారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే ప్రమాదమని ఎన్‌డీఎస్ఏ చెప్పిందన్నారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

### యువత పట్టుదలతో ముందుకు సాగాలన్న మంత్రి వాకిటి

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి వేడుకలు జరిగాయి. వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీ ఈటెల రాజేందర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, సగర సంఘం నాయకులు ఉప్పరి శేఖర్, ఆస్కానీ మారుతిసాగర్ తదితరులు పాల్గొన్నారు. భగీరథ జయంతి వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడుతున్నాం అన్నారు. సగరులు సమస్యల పరిష్కారం కోసం ముందుంటాం అన్నారు. కలియుగంలో కూడా భగీరథుని ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగుతున్నాం అని వెల్లడించారు. శివుని తలలో ఉండే గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహానీయులు భగీరథుడు అని అన్నారు. భగీరథ ప్రయత్నం అంటూ నేటి సమాజం ముందుకు సాగుతుంది బసవేశ్వరుడు పనిలోనే దేవుడు ఉన్నారని చెబితే..పని సాధించేవరకు ప్రయత్నం చేయాలని భగీరథుడు చెప్పాడని అన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే నేటి యువత ప్రేరణగా తీసుకోవాలన్నారు. భగీరథున్ని దిక్సూచిగా తీసుకొని యువత ముందుకుసాగాలని పిలుపునిస్తున్నాం అని అన్నారు.




## ఆళ్లగడ్డ పట్టణంలో దారుణం

### భార్యను గొంతుకోసి భర్త పరార్

**నంద్యాల,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలో దారుణం చోటు చేసుకుంది. అనుమానంతో భార్యను భర్త హత్య చేశాడు. కత్తితో గొంతుకోసి పరారయ్యాడు. పట్టణంలోని చాంద్ వీధిలో పుష్ప (26) భర్త, పిల్లలతో కలిసి నివాసం ఉంటోంది. గురువారం ఉదయం.. పిల్లలు బిగ్గరగా ఏడుస్తుండటంతో.. ఇరుగు పొరుగువాళ్లు వెళ్లి చూశారు. రక్తపు మడుగులో ఉన్న మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నామని తెలిపారు. హత్యకు గల కారణాలను ఆరా తీస్తున్నారు.

## అంగన్‌వాడీలకు వేసవి సెలవులు ఇవ్వాలి

### పెంచుతామన్న వేతనాలు అమలు చేయాలి

### విజయనగరంలో అంగన్‌వాడీల భారీ ర్యాలీ

**విజయనగరం,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేసవి సెలవులు మే నెల మొత్తం ఇవ్వాలని, ప్రభుత్వం పెంచుతామన్నా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు, మీదుగా గంట స్థంభం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ని ఉద్దేశించి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె ప్రభావతి, సి ఐ టి యు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యు ఎస్ రవికుమార్ లు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే వేసవి సెలవులు నెలరోజులు ఇస్తామని, కనీస వేతనాలు అమలు చేస్తామని చెప్పిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చి 21 నెలలు కావస్తున్న అంగన్వాడి లు గురించి మాట్లాడకపోవడం దారుణమన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటంతో పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరో వైపు జీఓ5 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మినీ అంగన్వాడీ లను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మారుస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత నెలలో రాష్ట్ర కేంద్రంలో అంగన్వాడీ లు ధర్నా చేస్తే పదిరోజుల్లో సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన పెద్దలు నెలరోజులు దాటిన ఇంతవరకు మా సమస్యలపై సమాధానం చెప్పలేదన్నారు. తక్షణమే అంగన్వాడీ లు కు కనీస వేతనాలు ప్రకటించి, వేసవి సెలవులు నెలరోజులు ప్రకటించాలని పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన ర్యాలీలో సుశీల, రాధ, సి ఐ టి యు నాయకులు బి.రమణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## నేటినుంచి వేసవి సెలవులు

### బస్టాండ్లలో పెరిగిన రద్దీ

**గుంటూరు,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్)::**

ఆర్టీసీ బస్సులకు గురువారం ప్రయాణికుల రద్దీ పెరిగింది. పాఠశాలలకు 24వ తేదీ నుండి వేసవి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇళ్లకు వెళ్లడానికి ప్రయాణమయ్యారు. విద్యార్థులను తీసుకెళ్ళటానికి వారి తల్లిదండ్రుల రాకతో రద్దీ పెరిగింది. గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు సీట్ల కోసం ప్రజలు ఎగబడుతున్నారు. సరిపడా బస్సులు లేక గంటల తరబడి ఎదురు చూస్తున్నారు. సాధారణ రోజులలో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య కంటే గురువారం దాదాపు 50 శాతం పెరిగారని సమాచారం. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ మిట్ట మధ్యాహ్న సమయంలో కూడా ఆర్టీసీలో రద్దీ ఉండటం గమనార్హం. శుక్రవారం కూడా రద్దీ ఉండే అవకాశం ఉంది. కాబట్టి ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా గుంటూరు నుండి వివిధ ప్రాంతాలకు అదనపు బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఐఏఎస్ అహ్మద్‌బాబుపై హైకోర్టు సీరియస్

### వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశం

### ఇన్నాళ్లూ ఎందుకు ఉపేక్షించారని సిఎస్‌కు ప్రశ్న

**అమరావతి,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని సీనియర్ ఐఏఎస్ అధికారి అహ్మద్ బాబుపై ఏపీ హైకోర్టు నిప్పులు చెరిగింది. ఉద్యోగుల పట్ల రాగద్వేషాలతో వ్యవహరించే వ్యక్తి ఐఏఎస్ అధికారిగా కొనసాగడానికి వీల్లేదని ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. చట్టం అన్నా, కోర్టు ఉత్తర్వులన్నా ఆయనకు గౌరవం లేదని న్యాయస్థానం మండిపడింది. బీపీసీ నిర్వహించి, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించకుండా ఫైళ్లను తొక్కిపెడతారా? ఇది ఉద్యోగులను వేధించడం కాదా? వారి జీవితాలతో ఆటలాడుతారా? అంటూ ధర్మాసనం నిలదీసింది. అహ్మద్ బాబుపై ఇన్ని ఆరోపణలు వస్తున్నా ప్రభుత్వం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎందుకు మౌనంగా ఉన్నారని కోర్టు ప్రశ్నించింది. ఆయన్ను ఇంకా అదే పోస్టులో ఎందుకు కొనసాగిస్తున్నారని, ఇటువంటి వారిని తక్షణమే 'లూప్‌లైన్'లో వేయాలని సూచించింది. అహ్మద్ బాబుపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతామని హైకోర్టు హెచ్చరించింది. ఒకవేళ ఆరోపణలు నిజమని ఆధారాలు ఉంటే, ఆయన్ను సర్వీసు నుంచి డిస్మిస్ చేయాలని కూడా ఆదేశిస్తామని స్పష్టం చేసింది.

## పాఠశాలలో ప్రతిభా వంతులకు సన్మానం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్/ సిరిసిల్ల**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో ప్రిన్సిపల్ జె.జె. థెరిసా ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా బోల్గమ్ నాగారాజు విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం నిర్వహించారు. జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకులు సాధించిన 7గురు విద్యార్థినులు, వారి తల్లిదండ్రులను సన్మానించారు. ప్రతి తరగతిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేత

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా బాల్కొండ జెడ్పి ఉన్నత పాఠశాలలో గురువారము ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఇన్చార్జి హెచ్ఎం ప్రశాంత్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, వేసవి సెలవు దినాల్లో విద్యార్థుల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆయా హెచ్ఎంల ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేసి, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.



## 26న వాసవీ మాత జయంతి

### అధికారికంగా నిర్వహించనున్న ప్రభుత్వం

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి జయంతి వేడుకలను ఇకపై ప్రతి ఏటా రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ అధికారిక జీవో విడుదల చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. ప్రతి సంవత్సరం 'వైశాఖ శుక్ల పక్ష దశమి' రోజున వాసవి మాత జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఈ పర్వదినం ఏప్రిల్ 26వ తేదీన వస్తుండటంతో, ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరపాలని ప్రభుత్వం ఆదేశించింది. ÷ూష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను కోరింది. ఈ వేడుకల నిర్వహణకు సంబంధించి యువజన సర్వీసులు, పర్యాటక సాంస్కృతిక శాఖను నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమాల కోసం అయ్యే ఖర్చును సంబంధిత శాఖ బ్జడెట్ నుంచే కేటాయించనున్నారు. వ ÷ూసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సమాజ సేవలో, వ్యాపార రంగంలో ముందుండే ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని ఈ నిర్ణయం పెంపొందిస్తుందని వారు భావిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణ రావు పేరుతో ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఈ నెల 26న తెలంగాణవ్యాప్తంగా ఉన్న వాసవి దేవాలయాలు, ఆర్యవైశ్య సత్రాలలో వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో అత్యంత వైభవంగా జరగనున్నాయి.

## హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

### అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా నియమితులైన జస్టిస్ లిసా గిల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ చరిత్రాత్మక మైలురాయి.. ఉన్నత న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా కీలక ముందడుగును సూచిస్తోందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ సంబంధిత విభిన్న కేసులను సమర్థంగా నిర్వహిస్తూ.. విశిష్టమైన, ఆదర్శప్రాయమైన న్యాయవృత్తిని నిర్మించుకున్నారని తెలిపారు. న్యాయం పట్ల నిబద్ధతతో గౌరవాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. జస్టిస్ లిసా గిల్ పదవీకాలం విజయవంతంగా, స్ఫూర్తిదాయకంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ లిసా గిల్ నియమితులైన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నియామకానికి ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. సీజేగా జస్టిస్ లిసా గిల్ నియామకం ఈ నెల 25 నుంచి అమల్లోకి వస్తుందని అందులో పేర్కొంది. హైకోర్టు ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఈ నెల 24న పదవీ విరమణ చేయనున్నారు.

## రేషన్ కార్డుల్లో బోగస్ తొలగింపు

### ఈకెవైసీ తప్పనిసరి చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోంది. ఇందులో భాగంగా, రేషన్ కార్డు వినియోగదారులందరికీ 'ఈ-కేవైసీ' ప్రక్రియను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. గతంలో రేషన్ కార్డుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి, అనర్హులను తొలగించడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. చాలా మంది లబ్దిదారులు తమ కార్డులలో వివరాలను అప్‌డేట్ చేయకపోవడం వల్ల రేషన్ నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే లక్షలాది కార్డులు నిబంధనలు పాటించని కారణంగా రద్దు చేశారు. కాబట్టి, ప్రభుత్వం అందించే ఉచిత లేదా రాయితీ బియ్యం, ఇతర సరుకులను నిరంతరాయంగా పొందాలంటే.. ప్రతి కార్డుదారుడు తమ ఆధార్ వివరాలను రేషన్ కార్డుతో అనుసంధానించి.. వేలిముద్రల ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకోవడం అత్యవసరం.రేషన్ కార్డులో పేరున్న ప్రతి వ్యక్తి బ్రతికే ఉన్నారా లేదా? ఒకే వ్యక్తికి రెండు చోట్ల కార్డులు ఉన్నాయా? అనే విషయాలను నిర్ధారించుకోవడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడుతుంది. ఇది పారదర్శకతను పెంచుతుంది. కార్డుదారులు తమ సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి, అక్కడి డీలర్ వద్ద ఉన్న ఈ-పోస్ యంత్రం ద్వారా తమ వేలిముద్రలను వేయాలి. దీనినే బయోమెట్రిక్ అథెంటికేషన్ అంటారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయని వారి పేర్లను కార్డు నుంచి తొలగించే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో మొత్తం కార్డునే రద్దు చేసే అధికారం అధికారులకు ఉంటుంది. ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలనలో ఈ-కేవైసీ అప్‌డేట్ చేయని కారణంతో దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో బోగస్ కార్డులను అధికారులు గుర్తించి తొలగించారు. మీరు ప్రస్తుతం మీ ఊరిలో లేకపోయినా, 'వన్ నేషన్ ? వన్ రేషన్ కార్డ్' పథకం ద్వారా మీరు ఉన్న చోటే దగ్గరలోని రేషన్ షాపులో కేవైసీ పూర్తి చేసుకునే వెసులుబాటు ఉంది. ఇప్పటికీ చాలా మంది రేషన్ కార్డుదారులు తమ ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదని.. వారు త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం కోరుతోంది. దీంతో పాటు.. వరుసగా మూడు నెలల కంటే ఎక్కువ నెలలు ఆ రేషన్ కార్డు ద్వారా ఎలాంటి రేషన్ తీసుకోకపోతే.. ఆ కార్డులు కూడా రద్దయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలా ర్దదైన కార్డులు కూడా దేశ వ్యాప్తంగా చాలా ఉన్నాయి.

## ఆర్టీసీ సమ్మెలో ఆందోళనకర పరిస్థితులు

### నల్లగొండ, వరంగల్‌లో ఇద్దరు డ్రైవర్ల ఆత్మహత్య యత్నం

**నల్గొండ,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో రాష్ట్రంలో పలుచోట్ల ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. నల్గొండ జిల్లా మిర్యాలగూడ డిపోలో డ్రైవర్ వెంకన్న పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. సమ్మెపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ చర్యకు దిగినట్లు సమాచారం. అయితే వెంటనే అప్రమత్తమైన తోటి ఉద్యోగులు ఆయనను అడ్డుకుని పెద్ద ప్రమాదం తప్పించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సంచలనం సృష్టించింది. ఓఉఓ వైద్యులు శంకర్‌గౌడ్ ఆరోగ్య పరిస్థితిపై తాజా వివరాలు వెల్లడించారు. ఆయనకు 60 నుంచి 80 శాతం వరకు కాలిన గాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆయన వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారని, పరిస్థితి నిలకడగా ఉన్నట్లు చెప్పారు. మెరుగైన చికిత్స కోసం ఆయనను హైదరాబాద్‌కు తరలించినట్లు వైద్యులు వెల్లడించారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో వరుస ఘటనలు చోటు చేసుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వాతావరణం నెలకొంది. దిలా ఉంటే, రాష్ట్రంలో ఖీఅ కార్మికుల సమ్మె కారణంగా రెండో రోజు కూడా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ఉద్యోగులు, దినసరి కూలీలు సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి రావడంతో ప్రయాణికులు అధిక ఛార్జీల భారాన్ని మోస్తున్నారు.

## ఆర్టీసీ కార్మికులు తీవ్ర చర్యలకు పాల్పడొద్దు

### నేడు మంత్రుల బృందంద చర్చలకు సిద్దం

### అనవసరంగా కుటుంబాలను రోడ్డుపాల్చేయవద్దు

### కార్మికులకు మంత్రుల వినతి

**హైదరాబాద్,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**

ఆర్టీసీ కార్మికులు ఎవరూ తీవ్ర చర్యలకు పాల్పడవద్దని.. ఆవేశంలో ఉద్రేకానికి లోనయ్యు ఆత్మహత్యా ప్రయత్నాలు చేసుకోవద్దని మంత్రుల బృందం పిలుపునిచ్చింది. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై కేబినెట్ భేటీలో చర్చించామని.. సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కేబినెట్ భేటీ అనతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, దామోదరలు మీడియాతో మాట్లాడారు. నేడు ఆర్టీసీ కార్మికులతో డిప్యూటి సిఎం భట్టి బృదంచర్చలు జరుపుతుందన్నారు. ఉద్రేకంలో.. భయంతో.. ఆవేశంలో కార్మికులు తీవ్ర చర్యలకు పాల్పడితే.. కుటుంబాలకు అన్యాయం చేసినోళ్లు అవుతారని.. ఎవరూ ఆత్మహత్యా ప్రయత్నాలకు దిగవద్దని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ సమ్మె చాలా చాలా పెద్దదని.. ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు..ఆర్టీసీ కార్మికులు ఎవరూ ఆత్మ బలిదానాల ఆలోచనలను విరమించుకోవాలని.. అలాంటి ఆలోచనల వల్ల కుటుంబాలు వీధిన పడతాయని.. కార్మికుల న్యాయమైన డిమాండ్లు అన్నింటినీ అంగీకరిస్తామని స్పష్టం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం అని.. సమస్యలు అన్నింటినీ ప్రభుత్వం వింటుందని.. మీ కుటుంబాలను గుర్తు చేసుకుని సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. ఆత్మహత్యాయత్నం చేసిన కార్మికుడు త్వరగా కోలుకోవాలని.. అతనికి కావాల్సిన వైద్య సాయం అంతా ప్రభుత్వం దగ్గరుండి చూసుకుంటుందని భరోసా ఇచ్చారు.

## కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం

### బ్లూ. గ్రీన్‌లివబుల్ సిటీగా నూతన రాజధాని

### నూతన ప్రాజెక్టులు, ఐకానిక్ వంతెన, విద్యాసంస్థలకు ఆమోదం

### బిట్స్ లాంటి సంస్థ ఏర్పాటు కావడం హర్షణీయం

### సిఆర్‌డిఎ సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,ఏప్రిల్23(నేషనలిస్ట్ వాయిస్):**



రాజధానిని అనుసంధానిస్తూ కృష్ణానదిపై నిర్మించే వంతెన ఐకానిక్‌గా ఉండాలని, బ్లూ. గ్రీన్‌లివబుల్ సిటీగా నూతన రాజధానిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి ఆధ్యక్షతన సిఆర్‌డిఏ అథారిటీ సమావేశం జరిగింది. దీనిలో నూతన ప్రాజెక్టులు, ఐకానిక్ వంతెన, విద్యాసంస్థల ఏర్పాటు వంటి అంశాలపై పలు ఆమోదాలు తెలిపారు. ఈ సమావేశానికి సిఆర్‌డిఏ, ఎజిఐసిఎల్, ఆర్థిక, అటవీశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. పలు ౖపతిపాదనలపై చర్చించారు. బిట్స్‌పిలానీ లాంటి ప్రతిష్టాత్మక విద్య సంస్థల క్యాంపస్‌లతో అమరావతి నగరం కీలకమైన విద్యా కేంద్రంగా నిలుస్తుందని సిఎం తెలిపారు. ఎపిలో మళ్లీ పెట్టుబడులపై విశ్వాసం వచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రెన్యూ ఎనర్జీ లాంటి సంస్థలు ఇంగాట్ సోలార్ వేఫర్ ఉత్పత్తికి అనకాపల్లిలో యూనిట్ ఏర్పాటు చేస్తోందని సిఎం తెలిపారు. అలాగే రివర్‌ఫ్రంట్, ఎల్‌పిఎస్ లేఅవుట్ల నిర్మాణం, పనుల పురోగతిపైనా చర్చించారు. గతంలో భూములు పొందిన సంస్థలు పనులు వేగవంతంగా చేస్తున్నాయా లేదా వెంటనే పరిశీలించాలని సిఎం ఆదేశించారు. 2027 నుండి అమరావతి క్యాంపస్ అడ్మిషన్లు ప్రారంభిస్తామని బిట్స్ పిలానీ ప్రతినిధులు సిఎం చంద్రబాబునాయుడికి తెలిపారు. గురువారం వెలగపూడి సచివాయలంలో సిఎం వారు కలిశారు. రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న క్యాంపస్ పురోగతిపై వివరించారు. అమరావతి క్యాంపస్ ఐకానిక్‌గా నిర్మిస్తున్నామని, క్వాంటం, ఎఐ విభాగాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్వాంటం టెక్నాలజీలో స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రణాళికలు చేయాలని వారికి సిఎం సూచించారు.



# ఐపీఎల్ పాయింట్స్ టేబుల్‌లో పంజాబ్ హవా

ఐపీఎల్ మ్యాచ్‌లు క్రికెట్ ఫ్యాన్స్‌కు మస్త్ మజాను అందిస్తున్నాయి. ఫోర్లు, సిక్సర్లతో బ్యాట్స్‌మెన్లు హోరెత్తిస్తుంటే.. అదిరిపోయే బంతులతో బౌలర్లు దుమ్మురేపుతున్నారు. మొదట్లో బ్యాట్స్‌మెన్ పూర్తి ఆధిపత్యం చెలాయించగా.. ఇప్పుడు బౌలర్ల హవా మొదలైంది. బుధవారం లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌లో బౌలర్ల హవా కొనసాగింది. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్.. ఆరు వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. అనంతరం లక్నో జట్టు 18 ఓవర్లలో కేవలం 119 పరుగులకే ఔట్ అయింది. ఇప్పటివరకు అన్ని జట్లు ఆరు మ్యాచ్‌లు ఆడేయగా.. కొన్ని జట్లు 7 మ్యాచ్‌లు కూడా ఆడేశాయి. పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో కూడా దూసుకెళ్తోంది. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు సాధించగా.. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. 11 పాయింట్లతో టాప్ ప్లేస్‌లో నిలిచింది. లక్నోపై విజయంతో రాజస్థాన్ రాయల్స్ రెండోస్థానానికి చేరింది. 7 మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు మ్యాచ్‌ల్లో విజయం సాధించి.. 8 పాయింట్లతో మూడోస్థానంలో ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ 7 మ్యాచ్‌లు ఆడగా.. నాలుగు విజయాలు సాధించింది. 8 పాయింట్లతో నాలుగోస్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ 5 మ్యాచ్‌లు ఆడగా.. మూడింట గెలుపొందింది. ఢిల్లీ ఖాతాలో ఆరు పాయింట్లు ఉండగా.. పాయింట్ల పట్టికలో ఐదోస్థానంలో ఉంది. గుజరాత్ టైటాన్స్ ఐదు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఆరోస్థానంలో ఉంది. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్‌లో గెలుపొందిన ముంబై ఇండియన్స్.. ఆ తరువాత వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. చివరి మ్యాచ్‌లో గెలుపొంది రెండో విజయం ఖాతాలో వేసుకుంది. నాలుగు పాయింట్లో ఏడోస్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఈ సీజన్‌లో కూడా ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. ఆరు మ్యాచ్‌లు ఆడగా.. కేవలం రెండు విజయాలతో 8వ స్థానంలో ఉంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్ పర్ఫామెన్స్ మరీ తీసికట్టుగా ఉంది. ఏడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో కింది నుంచి రెండోస్థానంలో ఉంది. కోల్‌కతా నైట్ రైడర్స్ మాత్రం ప్లే ఆఫ్ రేసు నుంచి అన్ని జట్ల కంటే బాగా వెనుకపడిపోయింది. ఏడు మ్యాచ్‌ల్లో ఒకే విజయం సాధించింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. మూడు పాయింట్లతో చివరిస్థానంలో ఉంది. మిగిలిన 7 మ్యాచ్‌ల్లో కనీసం ఆరు మ్యాచ్‌లు గెలిస్తే ప్లే ఆఫ్ రేసులో ఉంటుంది. ఇప్పటివరకు ఈ సీజన్‌లో అత్యధిక పరుగులతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ టాప్‌లో ఉన్నాడు. 7 మ్యాచ్‌ల్లో 323 పరుగులతో ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా ఉన్నాడు. హెన్రిచ్ క్లాసెన్ (283), శుభ్‌మన్ గిల్ (265) రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. లక్నో బౌలర్ ప్రిన్స్ యాదవ్ 13 వికెట్లతో పర్పుల్ హోల్డర్‌గా ఉన్నాడు. ఆ తరువాతి స్థానాల్లో అన్షుల్ కాంబోజ్ (13), ఈషాన్ మలింగ (12) ఉన్నారు.

# లక్నో వరుస ఓటములు

లక్నో వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జియాంట్స్ కీలక మ్యాచ్‌లో తలపడ్డాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యాక 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. స్టార్ బ్యాటర్లు యశస్వి జైస్వాల్ (22) రాణించగా.. వైభవ్ సూర్యవంశీ (8), ధ్రువ్ జురేల్ (0), కెప్టెన్ రియన్ పరాగ్ (20), షిమ్రాన్ హెట్‌మెయిర్ (22) తక్కువ పరుగులు చేయగా.. రవీంద్ర జడేజా (43), ఫెరిరా (20) మోస్తరు స్కోర్ నమోదు వద్ద ఔటయ్యారు. లక్నో బౌలర్లు అద్భుతం వేసి బ్యాటర్లు అందరినీ వెనక్కి పంపించేశారు. లక్నో బౌలర్లు బ్రిజేష్ శర్మ, జోఫ్రా ఆర్చర్, బర్గర్ వరుసగా రెండేసి వికెట్లు తీసి అదరగొట్టారు. స్వల్ప లక్ష్య ఛేదనకు బరిలో దిగిన లక్నో సూపర్‌జియాంట్స్ భారీగా విఫలమైంది. 18 ఓవర్లు పూర్తి చేసుకుని 119 పరుగులు మాత్రమే చేసింది. మిచెల్ మార్ష్ మినహా దాదాపు ఏ ఒక్క బ్యాటర్ సమీక్ష చేయనున్నారు. ఆయుశ్ బదౌనీ, రిషబ్ పంత్, మర్‌క్రమ్ ఇలా ముగ్గురికి ముగ్గురు ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్‌గా వెళ్లిపోయారు. 41 బంతుల్లో మార్ష్ 55 పరుగులు చేసి అర్ధ సెంచరీ నమోదు చేశాడు. అనంతరం నికోలస్ పూరన్ (22), హిమ్మత్ సింగ్ (15) కొంత పోరాడినా విజయానికి కావాల్సిన పరుగులు సాధించలేకపోయారు. ముకుల్ రాయ్, హిమ్మత్ సింగ్ దూకుడుగా ఆడారు. ఛేదనకు దిగిన లక్నో బ్యాటర్లను లక్నో సూపర్ జియాంట్స్ అద్భుతంగా బౌలింగ్ వేసి అన్నీ వికెట్లు తీశారు. జోఫ్రా ఆర్చర్ మూడు వికెట్లు, నంద్రే బర్గర్ రెండు వికెట్లు టపాటపా పడగొట్టారు. ఈ సీజన్‌లో వరుసగా రెండు ఓటములు చెందిన రాజస్థాన్ రాయల్స్ లక్నో గడ్డపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. విజయంతో రాజస్థాన్ రాయల్స్ తమ ర్యాంకును మెరుగుపర్చుకోగా.. ఐదో ఓటమిని ఖాతాలో వేసుకున్నారు. సీజన్‌లో మొత్తం ఏడు మ్యాచ్‌లు ఆడిన లక్నో సూపర్ జియాంట్స్ 2 విజయాలు, ఐదు పరాజయాలతో కొనసాగుతోంది. ఇది వరకు వచ్చు వరుసగా నాలుగు పరాజయం పొందడాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నా. ఏడు మ్యాచ్‌లు ఆడిన రాజస్థాన్ రాయల్స్ 5 విజయాలు, రెండు పరాజయాలు సాధించింది. వరుసగా రెండు ఓటముల అనంతరం రాజస్థాన్ గొప్పగా పుంజుకుని ఆడింది.





## మ్యాక్స్‌వెల్ రికార్డ్ బ్రేక్ చేసిన వైభవ్

రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్?లో రికార్డుల మీద రికార్డులను తన ఖాతాలో వేసుకుంటున్నాడు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్?లో 8 పరుగులకే పెవిలియన్ చేరినప్పటికీ వైభవ్ తన పేరిట పలు రికార్డులు లిఖించుకున్నాడు. అతడితోపాటు జట్టు స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా ఓ అరుదైన ఘనత అందుకున్నాడు.టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన రాజస్థాన్?కు ఘనమైన ఆరంభం దక్కలేదు. జైస్వాల్ వేగంగా ఆడినా, లీగ్?లో తొలిసారి వైభవ్ ఇబ్బంది పడ్డాడు. 11 బంతులు ఎదుర్కొని కేవలం 8 పరుగులే చేశాడు. అతడిని మెహ్సిన్ ఖాన్ పెవిలియన్?కు చేర్చాడు. అయితే 2 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్దే వైభవ్ సూపర్ రికార్డు సాధించాడు. గతేడాది ఐపీఎల్?లో అరంగేట్రం చేసిన ఈ చిచ్చరపిడుగు 500 పరుగుల మైలురాయి అందుకున్నాడు. అతడు కేవలం 237 బంతుల్లోనే ఈ ఫీట్ సాధించాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత తక్కువ బంతుల్లో ఈ మైల్?స్టోన్ సాధించిన బ్యాటర్?గా అరుదైన ఘతన సాధించాడు. ఈ క్రమంలోనే స్టార్ బ్యాటర్ గ్లెన్ మ్యాక్స్?వెల్ రికార్డ్?ను వైభవ్ బద్దలుకొట్టాడు. 500 పరుగులు పూర్తి చేసేందుకు మ్యాక్స్?వెల్ 260 బంతులు తీసుకున్నాడు. ఈ మ్యాచ్ ఆడిన నాటికి వైభవ్ వయసు 15ఏళ్ల 26 రోజులు. ఈ నేపథ్యంలో ఐపీఎల్?లో 500 రన్స్? పూర్తి చేసుకున్న అత్యంత పిన్న వయస్కుడిగానూ వైభవ్ రికార్డు కొట్టాడు. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ ఈ మ్యాచ్?లో మూడు వికెట్లు పడగొట్టాడు. ఎయిడెన్ మార్?క్రమ్? సహా, మయంక్ యాదవ్, మోహ్సిన్ ఖాన్?ను పెవిలియన్?కు చేర్చాడు. మొత్తం నాలుగు ఓవర్ల కోటాలో ఒక మెయిడెన్ సహా 20 రన్స్ ఇచ్చి 3 వికెట్లు దక్కించుకున్నాడు. ఈ క్రమంలోనే రాజస్థాన్? రాయల్స్ తరపున ఐపీఎల్?లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్?గా నిలిచాడు. ఇదివరకు యుజ్వేంద్ర చాహల్ (66 వికెట్లు) పేరిట ఈ రికార్డు ఉంది. తాజాగా ఆర్చర్ ఆ రికార్డ్?ను అధిగమించాడు.

# ఈ అవార్డు గుజరాత్ మంత్రికి అంకితమిస్తున్నా- రవీంద్ర జడేజా



లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో జరిగిన లో స్కోరింగ్ మ్యాచ్?లో రాజస్థాన్ రాయల్స్ భళా అనిపించింది. బ్యాటుతో తడబడ్డా బంతితో రాణించిన రాజస్థాన్ 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజా ఆర్?రౌండ్ ప్రదర్శనతో రాణించి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అయితే ఈ అవార్డును అతడు 'గుజరాత్ విద్యాశాఖ మంత్రి'కి అంకింతం ఇచ్చాడు. మ్యాచ్ అనంతరం అవార్డ్? ప్రజెంటేషన్?లో జడేజా కీలక వ్యాఖ్యలు చేశాడు. జట్టు విజయంలో కీలకంగా మారినందుకు సంతోషంగా ఉందని చెప్పాడు. 'మ్యాచ్ గెలిపించినందుకు హ్యాపీగా ఉంది. అయితే అవార్డును నేను గుజరాత్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి డెడికేట్ చేస్తున్నా. ఎందుకంటే నేను ఇవాళ అద్భుతమైన ప్రదర్శన చేస్తానని ఆమె నిన్ననే నాతో చెప్పింది. ఆమెకు థాంక్స్?' అని జడ్డూ పేర్కొన్నాడు. కాగా, ఆ మంత్రి ఎవరో కాదు జడేజా సతీమణి రివాబా జడేజానే!సుదీర్ఘ ఐపీఎల్? కెరీర్?లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోవడం జడేజాకు ఇది 17వసారి. అలాగే చెన్నై సూపర్ కింగ్స్ తరపున కాకుండా ఇతర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఈ అవార్డు దక్కించుకోవడం మాత్రం ఇదే తొలిసారి. సీఎస్కేకు కాకుండా జడేజా ఇతర ఆయా జట్ల (రాజస్థాన్, కొచ్చి టస్కర్స్ కేరళ, గుజరాత్ లయన్స్)కు 75 మ్యాచ్?ల్లో ప్రాతినిధ్యం వహించాడు. ఇక చెన్నై తరపున 186 మ్యాచ్?ల్లో బరిలోకి దిగగా అందులో 16 సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. లఖ్?నవూతో మ్యాచ్?లో పిచ్ బ్యాటింగ్?కు? అంతగా సహకరించలేదు. టాపార్డర్ విఫలమైన వేళ జడేజా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో నిలబడి స్కోర్ బోర్డును నడిపించాడు. 29 బంతులు ఆడిన జడ్డూ 43 పరుగులు చేసి నాటౌట్?గా నిలిచాడు. ఇందులో 2 ఫోర్లు, 1 సిక్స్? ఉన్నాయి. అనంతరం బౌలింగ్?లోనూ రాణించాడు. నాలుగు ఓవర్లో కోటాలో 29 పరుగులిచ్చి 1 వికెట్ దక్కించుకున్నాడు. అదీనూ నికోలస్ పూరన్ వికెట్ కావడం విశేషం. ఇక మ్యాచ్ విషయానికొస్తే, రాజస్థాన్ నిర్దేశించిన 160 లక్ష్య ఛేదనలో లఖ్?నవూ తేలిపోయింది. మిచెల్ మార్ష్ (57) మినహా మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. 18 ఓవర్లలో లఖ్?నవూ 119 పరుగులకు కుప్పకూలిపోయింది. దీంతో రాజస్థాన్ 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 3, నాంద్రె బర్గర్, బ్రిజేష్ శర్మ చెరో 2, రవీంద్ర జడేజా, రవి బిష్ణోయ్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో జడేజా భార్య రివాబా జడేజా నార్త్ జామ్?నగర్? స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా గెలుపొందారు. అయితే గతేడాది గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆమెను మంత్రి పదవి వరించింది. ప్రస్తుతం ఆమె ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ కేబినెట్?లో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.లఖ్?నవూ స్పీడ్ గన్ మయంక్ యాదవ్ ఈ మ్యాచ్?తో ఐపీఎల్?లో ఎంట్రీ ఇచ్చాడు. అయితే అతడికి ఆశించిన రేంజ్?లో కమ్?బ్యాక్ రాలేదు. 140ం వేగంతో బంతులేసినా ధారాళంగా పరుగులు ఇచ్చాడు. నాలుగు ఓవర్లో కోటాలో 14 ఎకనామీతో 56 రన్స్? ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు.

# నంద్రే బర్గర్‌పై మ్యాచ్ రిఫరీ చర్యలు



ఐపీఎల్ నిబంధనలను ఉల్లంఘించిన రాజస్థాన్ రాయల్స్ పేసర్ నంద్రే బర్గర్‌పై మ్యాచ్ రిఫరీ చర్యలు తీసుకున్నాడు. ప్రత్యర్థి ఆటగాళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బర్గర్ మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించారు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నంద్రే బర్గర్(2/27) మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. లక్నో కెప్టెన్ రిషభ్ పంత్‌ను డకౌట్ చేయడంతో పాటు హాఫ్ సెంచరీతో క్రీజులో పాతుకుపోయిన మిచెల్ మార్ష్(55)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను రాజస్థాన్ రాయల్స్‌వైపు మలుపు తిప్పాడు. ఈ వికెట్లను బర్గర్ అత్యుత్సాహంగా సెలెబ్రేట్ చేసుకున్నాడు. ప్రత్యర్థి ఆటగాళ్లను దూషిస్తూ సంబరాలు చేసుకున్నాడు. ఈ వ్యవహారంపై అంపైర్ల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన మ్యాచ్ రిఫరీ బర్గర్ మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించాడు.ఈ మేరకు ఐపీఎల్ ఓ ప్రకటనను విడుదల చేసింది. 'రాజస్థాన్ రాయల్స్ బౌలర్ నంద్రే బర్గర్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానాగా విధించాం. ఒక డీమెరిట్ పాయింట్‌ను అతని ఖాతాలో చేర్చాం. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలింది. ఆర్టికల్ 2.5 ప్రకారం మరో ఆటగాడిని కించపరిచేలా ప్రవర్తించడం, అనుచిత ప్రవర్తన , భాష ఉపయోగించినట్లు తేలితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. బర్గర్ లెవల్ 1 ఉల్లంఘనకు పాల్పడినట్లు మ్యాచ్ రిఫరీ తీసుకున్న తుది నిర్ణయంతో ఈ జరిమానా విధించడం జరిగింది.'అని ఐపీఎల్ తమ ప్రకటనలో పేర్కొంది.ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 40 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 159 పరుగులే చేసింది. రవీంద్ర జడేజా(29 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 43 నాటౌట్) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో మహమ్మద్ షమీ(2/30), ప్రిన్స్ యాదవ్(2/29), మోహ్‌సిన్ ఖాన్(2/17) రెండేసి వికెట్లు తీసారు. అనంతరం లక్నో సూపర్ జెయింట్స్ 18 ఓవర్లలో 119 పరుగులకే కుప్పకూలింది. మిచెల్ మార్ష్(41 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌తో 55) హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. మిచెల్ మార్ష్‌తో పాటు నికోలస్ పూరన్(22), హిమ్మత్ సింగ్(15) మినహా అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఆయుష్ బదోని(0), రిషభ్ పంత్(0), ఎయిడెన్ మార్క్‌రమ్(0) డకౌట్‌గా పెవిలియన్ చేరారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(3/20) మూడు వికెట్లు తీయగా.. నంద్రే బర్గర్(2/27), బ్రిజేష్ శర్మ(2/18) రెండేసి వికెట్లు పడగొట్టారు. రవీంద్ర జడేజా, రవి బిష్ణోయ్‌లకు తలో వికెట్ దక్కింది.

## ఎప్పుడూ మీకు మద్దతుగా ఉంటాను..

ఐపీఎల్ 2026లో భాగంగా ముంబై ఇండియన్స్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగే మ్యాచ్ అంటేనే అదొక ఎమోషన్. అయితే ఈ మ్యాచ్‌కు ముందు మైదానంలో ఆట కంటే కూడా గ్యాలరీలో ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దీనికి కారణం చాహర్ బ్రదర్స్. దీపక్ చాహర్, రాహుల్ చాహర్ మధ్య జరగబోయే ఈ పోరుపై వారి సోదరి మాలతీ చాహర్ వేసిన పంచ్‌లు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సొంత తమ్ముళ్లనే ఆటపట్టిస్తూ ఆమె చేసిన పోస్ట్ నెటిజన్లను విపరీతంగా నవ్విస్తోంది. ఐపీఎల్ 2026లో దీపక్ చాహర్ ముంబై ఇండియన్స్ జట్టులో ఉండగా, రాహుల్ చాహర్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ఉన్నాడు. వాస్తవానికి దీపక్ గతంలో చెన్నైకి ఆడితే, రాహుల్ ముంబైకి ఆడేవాడు. ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. అయితే వీరిద్దరి కంటే ముందుగా వీరి సోదరి మాలతీ చాహర్ లైమ్ లైట్ లోకి వచ్చారు. తన ఇద్దరు తమ్ముళ్లతో కలిసి ఉన్న ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. "నేను ఎప్పుడూ మీకు మద్దతుగా ఉంటాను..

# ధోనీ వల్లే స్టేడియాలు పసుపు మయం

## చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్



దిగ్గజ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ వల్లే తాము ఎక్కడికి వెళ్లినా స్టేడియాలు పసుపు మయం అవుతున్నాయని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అన్నాడు. దురదృష్టవశాత్తు ఆయన ఆడటం లేదని, కానీ ఈ క్రేజ్ సృష్టికర్త ధోనీనే అని స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సీఎస్‌కే టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన రుతురాజ్ గైక్వాడ్‌ను ముంబైలో సీఎస్‌కే క్రేజ్ గురించి హోస్ట్ ప్రశ్నించాడు. ధోనీ వల్లే ఈ క్రేజ్ అని గైక్వాడ్ బదులిచ్చాడు. టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ ఎంచుకోవాలనుకున్నామని గైక్వాడ్ తెలిపాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. కానీ ఇది 50-50 నిర్ణయమే. పిచ్ బాగుంది. వాంఖడేలో ముందుగా బ్యాటింగ్ చేసినా.. బౌలింగ్ చేసినా మెరుగైన ప్రదర్శన కనబర్చడం ముఖ్యం. కాబట్టి మొదట బ్యాటింగ్ చేసినా సరే అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం కీలకం. మేం మెరుగైన ప్రదర్శనే చేస్తున్నాం. కానీ కీలక సమయాల్లో అవకాశాలను చేజార్చుకుంటున్నాం.గత మ్యాచ్‌లో మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. బ్యాటింగ్‌లో కూడా మంచి ఆరంభం లభించింది. కానీ కీలక సమయంలో తడబడి విజయాన్ని చేజార్చుకున్నాం. జట్టులో అందరూ ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. మా దిగ్గజం ధోనీ వల్లే మేం ఎక్కడికి వెళ్లినా అభిమానుల మద్దతు లభిస్తోంది. స్టేడియాలు పసుపుమయం అవుతున్నాయి. దురదృష్టవశాత్తూ ధోనీ ఈ మ్యాచ్ ఆడటం లేదు. కానీ ఇదంతా ఆయన సృష్టించిన ప్రభావమే. ఈ రాత్రి మా అభిమానులను సంతోషపరుస్తామని ఆశిస్తున్నాను. మా జట్టులో రెండు మార్పులు ఉన్నాయి.'అని రుతురాజ్ గైక్వాడ్ తెలిపాడు. మరోవైపు టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. గత మ్యాచ్ తరహాలోనే మెరుగైన ప్రదర్శన చేసి విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఆటను ఆస్వాదించాలని మా కుర్రాళ్లకు చెప్పానన్నాడు. కోల్‌కతాతో మ్యాచ్ తరహాలోనే ఈ పిచ్ ఉందని, ఆ మ్యాచ్ తరహాలోనే లక్ష్యాన్ని ఛేదిస్తామని చెప్పాడు.

# నేను తెరిస్తే అంతే సంగతులు

## గీతామాధురి యూట్యూబ్ ఇంటర్వ్యూ





తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన స్వరంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ గాయని గీతా మాధురి మరోసారి వార్తల్లో నిలిచారు. పాటలతోనే కాదు, టీవీ షోలతో, సోషల్ మీడియాలో తన యాక్టివ్‌నెస్‌తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆమె, తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గీతామాధురి ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, అందులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ప్రోమోలో గీతామాధురి మాట్లాడుతూ నేను ఎప్పుడో ఒక రోజు కాఫీ షాప్‌కి వెళ్తాను. ఆ రోజే ఏదో ఒక ప్రేమ జంట అక్కడికి వస్తుంది. నేను వెళ్లినప్పుడే ఎవరో ఒకరు దొరుకుతారు. ఇలా చాలా మంది నాకు కనిపించారు‘ అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఈ విషయంపై ఆమె చేసిన మరో కామెంట్ సంచలనం సృష్టించింది.నేను చూసిన వాటి గురించి నోరు తెరిస్తే కాపురాలు కూలిపోతాయి అంటూ గీతామాధురి చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.గీతామాధురి చెప్పిన ఆ జంటలు ఎవరు? వారు టాలీవుడ్‌కు చెందినవారా? లేక ఆమె వ్యక్తిగత పరిచయాల్లో ఉన్నవారా? అనే విషయంపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. అయితే ఈ అంశంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే పూర్తి ఎపిసోడ్ విడుదలయ్యే వరకు వేచి చూడాల్సిందే. ఇక గీతామాధురి కెరీర్ విషయానికి వస్తే? ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరోవైపు పాటలు, టీవీ షోలతో బిజీగా గడుపుతున్నారు. నందు భార్యగా, ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబాన్ని చూసుకుంటూనే తన కెరీర్‌ను బ్యాలెన్స్ చేసుకుంటున్నారు.

# వరుస ఫ్లాప్‌లతో శ్రీలీల డిసప్పాయింట్

## హిట్‌లు లేకపోవడంతో కెరీర్‌లో ఒడిదుడుకులు



కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా? ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఎ÷–లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం. రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా? సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

# మెక్సికోలో వారణాసి సీన్స్ ప్రదర్శన




రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'కోసం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్తను ఎస్ఎస్ కార్తికేయ పంచుకున్నారు. మెక్సికోలో జరగనున్న ఓ సినీ వేడుకలో ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మెక్సికో వేదికగా ఏప్రిల్ 24 నుంచి 26 వరకు జరగనున్న కామిక్ కాన్ ఎక్స్‌పీరియన్స్‌లో 'వారణాసి'కి సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను ప్రదర్శించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్ వీడియోలు, బిహైండ్ ది సీన్స్‌తో పాటు కొన్ని కీలకమైన సన్నివేశాలతో కూడిన గ్లింప్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ వేడుకకు కార్తికేయ హాజరు కానుండగా.. రాజమౌళి ప్రత్యేక వీడియో సందేశంతో అక్కడి అభిమానులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో విడుదల కానుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ జరుగుతోంది. అంతర్జాతీయస్థాయిలో భారతీయ సినిమా సత్తాను చాటేలా ఈ సినిమాను రాజమౌళి అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందిస్తున్నారు. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తున్నారు.

# రాకా మూవీలో దీపికదే కీ రోల్



ఆమె నటించదన్న వార్తలపై టీమ్ స్పందన అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీస్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమాలో బన్నీకి జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తున్నారు. ఇటీవల ఆమె రెండోసారి తల్లి కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమాపై రూమర్స్ మొదలయ్యాయి. షూటింగ్ ఆలస్యం అవుతుందని.. దీపిక స్థానంలో మరో నటిని తీసుకోనున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిని 'రాకా' టీమ్ ఖండించింది. సినిమాలో దీపిక పాత్ర నిడివి తగ్గించారనే ప్రచారాన్ని కూడా కొట్టేసింది. సినిమాలో ఆమె పాత్ర కీలకమైనదని షూటింగ్ కూడా అనుకున్న షెడ్యూల్స్ ప్రకారమే సాగుతోందని స్పష్టం చేసింది. రూమర్స్‌ను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌లో దీపిక కొన్ని క్రేజీ యాక్షన్ సన్నివేశాల్లోనూ నటించనున్నట్లు తెలుస్తోంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆమె ఈ సీక్వెన్స్ చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆమెతో పాటు మరికొందరు హీరోయిన్‌లు కూడా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రష్మిక, జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు కూడా వినిపిస్తున్నప్పటికీ, అధికారికంగా మాత్రం ఇంకా చిత్రబృందం వెల్లడించలేదు. ఇందులో ప్రధాన పాత్రల్లో ఎవరు అతిథి పాత్రల్లో ఎవరనే విషయంపై స్పష్టత రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని లుక్ కోసం అల్లు అర్జున్ రోజూ 3, 4 గంటలు సమయం వెచ్చిస్తున్నారని సినీవర్గాలు చెప్పాయి.



# రామాయణంలో రావణ, కుబేర యుద్ధం

## భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్న దర్శకుడు

బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బ్జడెట్ చిత్రం 'రామాయణం' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ–కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఘట్టాలు హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ స్పెక్టాకిల్ మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'డార్లింగ్' రీ-రిలీజ్‌తో బాక్సాఫీస్‌కు ఊపిరి...

## మరోసారి ప్రూవ్ అయిన ప్రభాస్ స్టామినా !

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద గత కొన్నాళ్లుగా నెలకొన్న సైలెన్స్‌ను రెబెల్ స్టార్ ప్రభాస్ మరోసారి చెరిపేస్తున్నారు. భారీ సినిమాల హవాతో థియేటర్లు వెలవెలబోతున్న సమయంలో, ఇటీవల వచ్చిన చిన్న సినిమాలు కొంత ఊరటనిచ్చినా... పూర్తి స్థాయిలో ఊపు మాత్రం రాలేదు. ఈ క్రమంలో అడివి శేష్ నటించిన 'డెకాయిట్' చిత్రం మంచి ప్లానింగ్, ప్రమోషన్లతో బ్రేక్ ఈవెన్ సాధించి థియేటర్లకు కొంత ఊపిరి పోసింది. అయితే ఆ సినిమా రన్ ముగిసే సరికి మళ్లీ డల్ పరిస్థితి నెలకొంటుందనుకున్న సమయంలో... 'డార్లింగ్' రీ–రిలీజ్ రూపంలో బాక్సాఫీస్‌కు కొత్త జోష్ వచ్చింది.ప్రభాస్ కెరీర్‌లో క్లాసిక్‌గా నిలిచిన డార్లింగ్ సినిమా రీ–రిలీజ్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారానే రూ.3 కోట్లకు పైగా వసూళ్లు రావడం విశేషం. ఇది ప్రభాస్ క్రేజ్‌కు నిదర్శనంగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రధాన నగరాల్లో థియేటర్లు హౌస్ ఫుల్ బోర్డులతో కళకళలాడుతున్నాయి. అభిమానులే కాకుండా సాధారణ ప్రేక్షకులు కూడా వింటేజ్ ప్రభాస్‌ను మళ్లీ బిగ్ స్క్రీన్‌పై చూడటానికి ఆసక్తి చూపిస్తున్నారు.దర్శకుడు ఏ.కరుణాకరన్ తెరకెక్కించిన ఈ క్లాసిక్ లవ్ స్టోరీకి మాస్ ఆడియన్స్ నుంచి కూడా మంచి స్పందన రావడం విశేషం. ఈ వీకెండ్ వరకు 'డార్లింగ్' జోరు కొనసాగుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పెద్ద సినిమాలు లేకపోయిన సమయంలో ఈ రీ–రిలీజ్ బాక్సాఫీస్‌కు మంచి బూస్ట్ ఇచ్చిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవల విడుదలైన ది రాజాసాబ్ చిత్రం ఆశించిన ఫలితం ఇవ్వకపోయినా... 'డార్లింగ్' రీ–రిలీజ్‌తో ప్రభాస్ మరోసారి తన స్టార్డమ్‌ను నిరూపించుకున్నట్లు కనిపిస్తోంది. మొత్తానికి సరైన కంటెంట్ లేక బాక్సాఫీస్ స్తబ్దంగా ఉన్న సమయంలో, ఒక రీ–రిలీజ్ సినిమా కూడా థియేటర్లకు జీవం పోయగలదని 'డార్లింగ్' మరోసారి రుజువు చేసింది. ప్రభాస్ క్రేజ్ మాత్రం ఏ మాత్రం తగ్గలేదని స్పష్టమైంది. ప్రస్తుతం ప్రభాస్ పలు పాన్ ఇండియా క్రేజీ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656